# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శుక్రవారం
హైదరాబాద్
21.03.2025

సంపుటి : 15 సంచిక: 192
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## షకీబ్ హసన్ రీ ఎంట్రీ

బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ హసన్ మళ్లీ మైదానంలో అడుగుపెట్టనున్నాడు. షకీబ్ బౌలింగ్ యాక్షన్ విషయంలో క్లీన్‌చిట్ లభించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వన్డే మ్యాచ్‌లు, లీగ్‌ల మ్యాచులు ఆడే అవకాశం దక్కింది. బంగ్లా ఆటగాడు టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ సందర్భంగా షకీబ్ అల్ హసన్ మాట్లాడుతూ తాను మళ్లీ బౌలింగ్ చేయగలనని పేర్కొన్నాడు. అయితే, రెండుసార్లు బౌలింగ్ యాక్షన్ రివ్యూలో పాల్గొననగా.. నిబంధనలకు విరుద్ధంగా గుర్తించారు. మూడోసారి రివ్యూకు వెళ్లగా యాక్షన్‌లో ఎలాంటి లోపం లేదని గుర్తించారు. అయితే, బౌలింగ్ యాక్షన్‌పై మూడోసారి ఎక్కడ రివ్యూకు వెళ్లాడో షకీబ్ వెల్లడించలేదు. చివరిసారిగా గతేడాది కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఆడాడు. 37 ఏళ్ల ఆల్‌రౌండర్ గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సర్రే జట్టు తరపున మ్యాచ్ ఆడాడు. ఈ సమయంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ బౌలింగ్ యాక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు.

# 2026 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా చేస్తాం

- సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు
- వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది
- నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయం
- ఎక్స్‌లో కేంద్రమంత్రి అమిత్ షా కీలక ప్రకటన



**చట్టం, ఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. 'అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈనాడు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది'' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు.

**మావోయిస్టు ప్రభావాన్ని తగ్గించేందుకు..**

వచ్చే ఏడాదికల్లా దేశంలో వామపక్ష తీవ్రవాదం లేకుండా చేస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం రూ.వేల కోట్లు వెచ్చిస్తోంది. ఇంతవరకు ఏడాదికి దాదాపు రూ.వెయ్యి కోట్లు ఖర్చుపెట్టగా.. రానున్న రోజుల్లో దీన్ని మరింత పెంచేందుకు కసరత్తు చేస్తోంది. మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌పై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించింది. వివిధ కారణాల వల్ల మిగతా రాష్ట్రాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు బలహీనపడినా.. ఛత్తీస్‌గఢ్‌లో తమ ఉనికి చాటుకుంటూనే ఉన్నారు. మావోయిస్టు అగ్రనాయకత్వం అంతా ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్‌లో తిష్ఠవేసింది. అక్కడ దట్టమైన అటవీప్రాంతం, ఎత్తైన కొండలతో క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులున్నాయి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ మావోయిస్టుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాలని ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం భారీగానే ఖర్చు పెడుతోంది. వివిధ పథకాల కింద మావోయిస్టు ప్రభావిత జిల్లాలకు నిధులు మంజూరు చేస్తోంది.

## రక్తపు టేరులుగా గంగలూరు అండ్రీ అడవులు



- వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతి
- ఎదురు కాల్పుల్లో అమరుడైన ఓ జవాన్
- ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపడుతుండగా ఎదురుకాల్పులు

**చట్టం, ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. రాష్ట్రంలో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు. బీజాపూర్ జిల్లాలో భారీగా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో గురువారం ఉదయం 7 గంటల నుంచి భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపడుతుండగా.. ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 26 మంది మావోయిస్టులు హతమైనట్లు బీజాపూర్ పోలీసులు తెలిపారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఛత్తీస్‌గఢ్ జిల్లా రిజర్వ్ గార్డ్ జవాన్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు కాంకేర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించారు. మొత్తం రెండు జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోలు హతమైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



## సునీతా విలియమ్స్‌కు భారతరత్న ఇవ్వాలి

**చట్టం బెంగాల్:** సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమికి చేరడంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాదు, సునీతా విలియమ్స్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. 'సునీతా విలియమ్స్‌కు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారు చాలా బాధలను భరించారు. వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చేందుకు కృషి చేసిన రెస్క్యూ బృందానికి కూడా ధన్యవాదాలు. గతంలో కల్పనా చావ్లా కూడా అంతరిక్ష కేంద్రానికి వెళ్లింది. కానీ తిరిగి రాలేకపోయింది. సునీతా విలియమ్స్ వెళ్లిన అంతరిక్ష నౌకలో కూడా ఏదో లోపం ఉందని నేను విన్నాను. కల్పనా చావ్లా కూడా అదే సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే సునీతా విలియమ్స్, మరో ముగ్గురు వ్యోమగాములు చాలా నెలలుగా అక్కడే చిక్కుకుపోవాల్సి వచ్చింది. సునీతా విలియమ్స్ భారత్ చెందిన వ్యక్తి. ఆమెకు భారతరత్న ఇవ్వాలని నేను కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నాను' అని దీదీ అన్నారు.

## హరీశ్, రాధాకిషన్ రావులకు భారీ ఊరట

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్ కొట్టేసిన హైకోర్టు
- చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై గతంలో కేసు
- క్వాష్ చేయాలని హైకోర్టును ఆశ్రయించిన హరీశ్, రాధాకిషన్ రావు

**చట్టం , హైదరాబాద్:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

**నాకు ప్రాణహానీ ఉందని..**

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీశ్ రావుతో పాటు రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.



## వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తా

- బీఆర్ఎస్‌కు అధికారం నా లక్ష్యం.. వచ్చే ఎన్నికల్లో విజయం మాదే
- మా అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నా
- అసూయ, ద్వేషం, ఆశ కారణంగా ఎన్నికల్లో ఓడినం
- రుణమాఫీ చేశారో లేదో సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఊరికి వెళ్లి అడుగుదాం
- తెలంగాణ ధనమంతా రాహుల్, సోనియా, ప్రియాంకా ఖాతాలో పడుతున్నాయ్
- కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని కేసీఆర్ ముందే చెప్పిండు
- మూడు ఫీట్లు ఉన్నోడు కూడా కేసీఆర్‌ను అంటుండు
- రేవంత్ అవినీతిని ఆధారాలతో కేంద్రానికి సమర్పించిన ఇప్పటివరకు చర్యలేవి?
- సూర్యాపేటలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు





**చట్టం, సూర్యాపేట:** మాజీ మంత్రి కేటీఆర్ సూర్యాపేట జిల్లా వేదికగా కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధికారమే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. గురువారం సూర్యాపేటలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 'వచ్చే ఏడాది పాదయాత్ర బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం. సూర్యాపేటలో జనాల్ని చూస్తుంటే పెద్ద బహిరంగ సభకే వచ్చినట్లుంది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం' అని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మరోసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. బడ్జెట్‌లో పథకాల అమలుకు సంబంధించి నిధుల కేటాయింపు లేదు. రుణమాఫీ చేశారో లేదో సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఊరికి వెళ్లి అడుగుదాం. తెలంగాణ ధనం అంతా రాహుల్, సోనియా, ప్రియాంకా గాంధీ ఖాతాలో పడుతున్నాయి.ధాన్యం దిగుమతిలో తెలంగాణలో నల్లగొండను నంబర్ వన్ చేశారు కేసీఆర్. ఎస్ఎల్‌బీసీలో విషాదం జరిగితే మంత్రులు చేపల కూర తింటున్నారు. ఓ మంత్రి నీళ్లు, వాటర్ కలిశాయని అంటున్నారు. గాడిదలను చూస్తేనే గుర్రాల విలువ తెలుస్తుంది. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు శత్రువులే. కేసీఆర్‌పై ద్వేషంతో జిల్లాలో పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తీసుకొచ్చిన కరువు ఇది. చెరువులు నింపితే బోర్లు ఎందుకు ఎండిపోతాయి. రేవంత్‌కు వ్యతిరేకంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఒక్క మాట మాట్లాడదు. ఏం మాట్లాడకముందే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. అసెంబ్లీని గాంధీభవన్ అన్న మజ్లిస్ సభ్యులపై చర్యలు తీసుకునే దమ్ము లేదా? అని ప్రశ్నించారు.

**శూన్యం నుంచి సునామీ..**

రేవంత్ రెడ్డి ఒక రాజకీయ పిగ్మి. కేసీఆర్ మోకాలి ఎత్తుకు సరిపోనోడు కూడా ఆహో ఓహో అని గర్జిస్తున్నాడు. గ్రామ సింహాలు కూడా సింహాల్లాగా ఎగురుతున్నాయి. వానపాములు కూడా నాగుపాముల్లాగా బుస కొడుతున్నాయి. అలాంటి పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. 2001లో గులాబీ జెండా ఎగురేసి.. ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్. ఇది ఏ రాజకీయ మరగుజ్జు ఔనన్నా కాదన్నా.. వానపాములు నాగుపాములై బుసకొట్టినట్టు యాక్టింగ్‌లు చేసినా కేసీఆర్ అనవాళ్లు చెరిపేస్తామని డైలాగులు కొట్టినా.. చరిత్ర చెరిపేయలేని సత్యం ఏదంటే కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు అనేది అక్షర సత్యం. ఎవరు ఔనన్నా కాదన్నా ఇది వాస్తవం. కేసీఆర్ వెంట ఎందరో నడిచారు. ఎందరో ఆత్మబలిదానాలు చేసుకున్నారు. చివరకు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.

**వారి ఖాతాల్లో డబ్బులు..**

రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు. అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది.



## ఆరంభ మ్యాచ్‌కు కెప్టెన్‌గా పరాగ్

- 3 మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్ దూరమవడంతో నిర్ణయం
- అధికారికంగా ప్రకటించిన మెనేజ్‌మెంట్

**చట్టం , స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు రాజస్థాన్ రాయల్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. తమ నూతన కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ఎంపిక చేసింది. అయితే అతను ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు మాత్రమే కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని తెలిపింది. ఐపీఎల్ 2025 సీజన్‌లోని తొలి 3 మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్ దూరమవడంతో పింక్ టీమ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఉప్పల్ వేదికగా మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌తో రాజస్థాన్ రాయల్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. ఈ మ్యాచ్‌తో పాటు మరో రెండు మ్యాచ్‌లకు రియాన్ పరాగ్ సారథ్యం వహించనున్నాడు.

**సంజూ దూరం..**

సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ గాయపడిన విషయం తెలిసిందే. ఆఖరి టీ20లో సంజూ శాంసన్ వేలికి బలమైన గాయమైంది. ఆ గాయానికి శస్త్రచికిత్స చేసుకున్న సంజూ శాంసన్.. ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్ తీసుకున్నాడు. ఐపీఎల్ ప్రమోషన్స్‌లో కూడా వేలికి కట్టుతోనే కనిపించాడు. గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో అతను ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉంది. తొలి మూడు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడని రాజస్థాన్ రాయల్స్ భావిస్తోంది. ఒకవేళ అందుబాటులో ఉన్న సంజూ శాంసన్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. సంజూ శాంసన్ పూర్తిగా కోలుకునే వరకు రియాన్ పరాగ్ జట్టును నడిపించే అవకాశాలు ఉన్నాయి.

**రాజస్థాన్ రాయల్స్ జట్టు:**

సంజూ శాంసన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, నితీశ్ రాణా, శుభమ్ దూబే, షిమ్రోన్ హెట్‌మైర్, రియాన్ పరాగ్, యుద్‌వీర్ సింగ్ చరక్, వనిందు హసరంగ, ధృవ్ జురెల్, కునాల్ సింగ్ రాథోడ్, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, కుమార్ కార్తీకేయ, ఆకాశ్ మధ్వాల్, క్వేనా మపాకా, మహీశ్ తీక్షణ, ఫజల్ హక్ ఫారూకీ, అశోక్ శర్మ, జోఫ్రా ఆర్చర్

CHATTAM NEWS
చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# హత్య కేసులో ఒకరికి రిమాండ్....

▶ వివరాలు వెల్లడించిన సిఐ జగడం నరేష్....



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక హత్య నేరం కేసులో అరెస్టు చేసి రిమాండ్ చేయడమైనది. పూర్తి వివరాలు సిఐ తెలిపిన వివరాల ప్రకారం. తేదీ 25 . 9. 2024 రోజున సుభాష్ యాదవ్s/o రామ్ బచ్చన్ యాదవ్ అనే బీహార్ వాసి తన అన్న కొడుకు అయిన మనిష్ కుమార్ యాదవ్ s/o అశోక్ యాదవ్ వయసు 17 సంవత్సరాలు కులం యాదవ్ వృత్తి లేబర్ నివాసం అసంపుర గ్రామం భోజపురి జిల్లా బీహార్ వాసి అనే వ్యక్తి కామారెడ్డి జిల్లాలోని అస్కుల్ గ్రామంలో పని నిమిత్తం వచ్చి ఇక్కడే అనుమానాస్పదంగా మృతి చెందినడని ఫిర్యాదు ఇవ్వగా క్రైమ్ నెంబర్235/2024 u/s 194 bnss అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినైనది విచారణలో భాగంగా నేరస్తుడైన అంటూ కుమార్ s/o మదన్ యాదవ్ బీహార్ వాసి ఈరోజు తేదీ 20032025 రోజున అస్గుల్ గ్రామ శివారులో పట్టుకుని విచారించగా అంటూ కుమార్ భార్య అయిన మమత మరియు మనీష్ యాదవ్ (మృతుడు )ఇద్దరూ ఒకే గ్రామానికి చెందినవారు మరియు స్కూల్ స్నేహితులు మమతకు మరియు మనీష్ కి ప్రేమ వ్యవహారం నడుస్తుందని నందకిషోర్ అనే వ్యక్తి అంటుకు తెలిపినాడు ఇది విని మనిష్యాదవ్ కుమార్ ని (అస్గుల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి షెడ్డులో పనిచేస్తున్న వ్యక్తి )ఎలాగైనా చంపాలని ఉద్దేశంతోనే ముందస్తు పథకంలో భాగంగా అంటూ కుమార్ పూణే నుండి 7.9.2024 రోజున హస్గుల్ గ్రామానికి వచ్చి నందకిషోర్ (అస్గుల్ గ్రామానికి చెందిన సర్దార్ షెడ్డులో పనిచేస్తున్న వ్యక్తి) వద్ద ఉండి మనిష్ యాదవ్ ని చంపడానికి సమయం కోసం వేచి ఉన్నారు తేదీ 19 . 09 . 2024 రోజున సాయంత్రం0 8 : 00గంటలకు మనీష్ యాదవ్ ని హస్గుల్ గ్రామానికి చెందిన సర్దార్ షెడ్డు వద్దకు పిలిపించుకొని మనీష్ కి బాగా మద్యం తాగిపించి సర్దార్ షెడ్ నందు ఇనుప గంపతో తల పైన కొట్టగా రక్తం గాయాలతో చనిపోయినాడు తర్వాత మృతుని షెడ్డు నుండి అంటూ మరియు నందకుమార్ ఇద్దరూ కలిసి మృతుడిని షెడ్డు వెనకాల ఉన్న తొగర్ చేనులో పడవేసినమని తర్వాత షెడ్ నందు ఉన్న రక్త మరకలను కడిగి చంపడానికి ఉపయోగించిన ఇనుప గంప ను షెడ్డు పక్కన పడవేసి షెడ్డు యజమానికి చెందిన TG 16 T 0220 అనే వాహనంలో బోధన్ వరకు వెళ్లి బోధన్ బస్ స్టాప్ లో వెహికల్ వదిలిపెట్టి మేము ఇద్దరం బీహార్ వెళ్ళిపోయినాము తిరిగి ఈరోజు 20032025 రోజున జీతం డబ్బుల కోసం అస్గుల్ గ్రామానికి రాగా పోలీసు వారు పట్టుకున్నారు అని తన నేరాన్ని ఒప్పుకున్నాడు వెంటనే సిఐ బిచ్కుంద గారు అంటూ కుమార్ ను కస్టడీకి తీసుకొని జుడిషల్ రిమాండ్కు పంపడమైనది

## నూతన "సీసీ రోడ్డు" పనులు ప్రారంభం



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలో రూ .5 లక్షల విలువగల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు యమా రాజయ్య మాట్లాడుతూ వెల్లుట్ల గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ అధ్యక్షుడు కమ్మరి భాస్కర్,గ్రామ ఉపాధ్యక్షుడు ఎండపల్లి రవి, యూత్ అధ్యక్షుడు సైగల స్వామి, వెల్లుట్ల సంతోష్ కుమార్, నర్వ శంకర్, యమా సాయిలు తదితరులు పాల్గొన్నారు...

## రండి ప్రభుత్వ డిగ్రీ కాళశాలలో చేరండి



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బిచ్కుంద ప్రిన్సిపల్ కె అశోక్ సూచన మేరకు ఇంటర్ రెండవ సవంత్సరం పరీక్షలు నేటితో ముగిస్తున్న క్రమంలో, కాళశాల అధ్యాపక బృందాం కళాశాలలో అడ్మిషన్లు పెంపే లక్ష్యంగా ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద అడ్మిషన్లకై ప్రచారం నిర్వహించారు. రండి.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.. అంటూ పరీక్ష కేంద్రల వద్ద ప్రచార కరపత్రాల తో ప్రచారం చేశారు. బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, పిట్లం బీర్కూర్, మేనుర్ ,కంగ్టి, కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కళాశాలలోనీ గ్రూపుల వివరాలు, ఎన్ఎస్ఎస్ సర్వీసులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతన అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు విపులంగా వివరించారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యం..



**చట్టం ఎల్లారెడ్డి:** మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యం అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఆయన గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, పలు పథకాలను అమలు చేస్తోంది అని అన్నారు.మహా లక్ష్మీ పథకం ద్వారా తెలంగాణలోని అన్ని వయసుల మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబడిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా, 63 లక్షల మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, బీమా సౌకర్యాలు కూడా అందించబడతాయన్నారు. ఈ పథకాలు మహిళాల సంక్షేమానికి మరియు సాధికారికతకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తున్నాయన్నారు మదన్ మోహన్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి AMC చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, నాగిరెడ్డి పెట్, లింగంపెట్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షులు, గ్రామ మహిళా కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నూతన భవనం ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతూ.. మీకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం అందుకు మీ సహకారం అవసరమన్నారు. గరీబి, పేద ప్రజలకు సహకరిస్తూ వారిని సంతృప్తిపరిచే విధంగా తక్కువ వ్యయాలతో ఇండ్లు నిర్మించాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ సంఘ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు శాలువాతో సన్మానించి, పూలగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి సామెల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



**చట్టం న్యూస్ శివ్వంపేట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హైదరాబాద్ నగర శివారులోని కొంపల్లి మునిసి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనతి కాలం ప్రజాపాలన వ్యవధిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయం అని, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏ గోపాల్ రెడ్డి, ఆది రెడ్డి మోహన్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, షేక్ ఇబ్రహీం, ఏ కృష్ణ, అశోక్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, రాము గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, వెంకటరెడ్డి, నరేందర్ గౌడ్, లక్ష్మీపతి రాజు, రాములు, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో డ్వాక్రా మహిళా సమైక్య కార్యాలయంలో మానవ అభివృద్ధి విభాగంలో భాగంగా అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆదారిత వంటి వంశాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో నసురుల్లాబాద్ పోలీసులు వివిధ గ్రామాల మహిళా సంఘం సభ్యులకు సైబర్ నేరాలపై, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏపీఎం గంగాధర్, సీసీలు సుజాత, హనుమాన్లు, నాగరాజ కుమారి, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు, శోభ, సీఎ వనజ, ఐకెపి సిబ్బంది, వివిధ గ్రామాల మహిళ సంఘాల అధ్యక్షులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో మాదిగ బతుకుల్లో వెలుగులు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో గ్రామ ఎస్సీ అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు సంగం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మాదిగల ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతకుంట గ్రామ ఎస్సీ మాదిగ అధ్యక్షులు సంఘ సభ్యులు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు అనంతరం అధ్యక్షులు బాలిగారి పోచయ్యా మాట్లాడుతూ ఆయన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మాదిగ అమర వీరుల స్వప్నం వర్గీకరణ. కనుక ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమరవీరులకు అంకితం అని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ ఉద్యమాన్ని నడిపి విజయతీరాలకు చేర్చిన మందకృష్ణ మాదిగ కాలపు సామాజిక పరివర్తకుడిగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకుంట గ్రామం మాదిగ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికారులు సమన్వయంతో పని చేయాలి : జుక్కల్ ఎమ్మెల్యే



**చట్టం జుక్కల్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో పని చేసే అన్ని శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.. అభివృద్ధికి సంబంధించి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు.. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు.. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు

## ఉద్యోగుల కృషితోనే కాంగ్రెస్ పార్టీకి అధికారం దక్కింది



**చట్టం నిజామాబాద్ :** తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ఉద్యోగుల కృషి ఎంతో ఉందని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జిఓ ఉద్యోగ సంఘాల భవనంలో ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రంజాన్ పవిత్ర మాసం ప్రత్యేక పూజలను చేశారు. ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని సామజిక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు. రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలలో తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండేట్లు ప్రత్యేక ప్రార్థనలు చేయాలనీ కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం..



**చట్టం శంషాబాద్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పతంగి రాజ్ భూపాల్ గౌడ్, ఎంపిక కావడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో రాజ్ భూపాల్ గౌడ్ కు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమెని మల్లేష్ యాదవ్, జోగి రవి, సబత, విజయ్ కుమార్, నారట్ల జగన్, కాకులారం కృష్ణ, రమేష్, కిరణ్, చారి, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఓ డైరీ ఆవిష్కరించిన షబ్బీర్ అలీ



**(చట్టం నిజామాబాద్) :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా అసోషియేషన్ నూతన క్యాలెండర్,డైరీలను ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కల్లెకర్ రాజీవ్ గాంధీ హన్మంతు,నుడా చైర్మన్ కేశవేణు,టీజివో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్,ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది



**చట్టం జహీరాబాద్ :** హరీష్ రావు గారిపై రేవంత్ సర్కార్ అక్రమంగా వేసిన ఫోన్ టాపింగ్ కేసును సరియైన ఆధారాలు లేవని హైకోర్టు కొట్టి వేయడంతో గురువారం జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు ఆదేశాల అనుసారం బాణసంచా కాల్చి ,స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్, మోహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్ సీనియర్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా సీనియర్ నాయకులు ప్రభు యాదవ్, తులసిదాస్ గుప్తా, కలీం, అలీమ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల నాయకులు పరమేశ్వర్ పాటిల్, వెంకటేశం, ఆశమ్, పద్మజ, నరేష్ రెడ్డి, మహమ్మద్ అలీ, నరసింహ రెడ్డి, వహీద్, నరేష్ రెడ్డి, జాకీర్, సందీప్ రాజ్, అక్షయ దేశ్పాండే, అలీ, నిఖిల్ ముదిరాజ్, విద్యార్థి విభాగం నాయకుడు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో 23వ వార్షికోత్సవం



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఈరోజు 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం సాయిబాబా పంచామృత అభిషేకం, మధ్యాహ్నం మహా హారతి అనంతరం ఆలయం చుట్టూ స్వామివారి పల్లకి సేవ అలాగే ఆలయ కమిటీ అభివృద్ధి ఆధ్వర్యంలో ఆలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ ప్రత్యేక అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 23 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమం ఉదయం నుండి ప్రారంభించామని సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో వివిధ కార్యక్రమాలు అలంకరణ స్వామి వారికి పంచామృతం అభిషేక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మారుమూల ప్రాంతాల నుండి ఉదయం జరిగే సా0యినాధుని పంచాంగం అభిషేకానికి భక్తులు పాల్గొని మహిళలు గ్రామస్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ శాల భూమన్న కమిటీ సభ్యులు పత్రిక ముఖంగా తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం 23వ వార్షికోత్సవం సందర్భంగా వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరపడం జరిగిందని, అలాగే ఆలయం నుండి గ్రామం వరకు పూర్వ వీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు చేయడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి మహిళలు గ్రామస్తులు భారీ ఎత్తున హారతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అలాగే గ్రామ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**చట్టం ధర్పల్లి:** రేపు శుక్రవారం నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు, ఏర్పాట్లు పూర్తయినట్లు ఇన్చార్జి ఎంఈఓ రమేష్ గురువారం తెలిపారు. మండలంలో మొత్తం పరీక్షలు రాసే విద్యార్థులు 516, మంది కాక అందులో బాలికలు 256,, బాలురు 260, ఉన్నారని, నాలుగు సెంటర్లలో ఈ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మోడల్ పాఠశాల, ఏ, బి, ప్రాజెక్టు రామడుగు, దుబ్బాక, సెంటర్లుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ,ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై అవగహన



**చట్ట, బోథ్ :** గురువారం రోజు బోథ్ ఎమ్మార్సీ కార్యాలయంలో పదో తరగతి పరీక్షలు సంబంధించి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ మరియు ఇన్విజిలేటర్లతో మండల విద్యాధికారి మొహమ్మద్ హుస్సేన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పదవ తరగతికి సంబంధించిన ఏర్పాట్లు గురించి తగు సూచనలను సలహాలను అందించారు. ఆ తర్వాత మండలంలో కేటాయించిన నాలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను చూశారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూసుకోవాలని పరీక్ష చీఫ్ సూపర్డెంట్ లకు సూచనలు చేశారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం ధర్పల్లి:** ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంతో గురువారం ధర్పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి నక్క రాజేందర్ ఆధ్వర్యంలో మాదిగలు పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. ఆయనతోపాటు మాదిగ ఉపకులాలు సైతం పోరాటంలో పాల్గొన్నాయని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

@ChattamTV
శుక్రవారం
21.03.2025



# బిచ్కుంద మున్సిపాలిటీ వద్దు.... గోపనపల్లి గ్రామ పంచాయతీ ముద్దు....

**చట్టం బిచ్కుంద:** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న బిచ్కుంద మున్సిపాలిటీ లో గోపనపల్లి గ్రామమును విలీనం చేయు నిర్ణయమును వెనక్కి తీసుకోవాలని కోరుతూ మేము గోపనపల్లి గ్రామ పంచాయతీ వాసులము మండలము బిచ్కుంద జిల్లా కామారెడ్డి తెలంగాణ స్టేట్ ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మేజర్ గ్రామపంచాయతీని నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేయబోతున్నట్లు అందులో భాగంగా బిచ్కుంద మండల పరిధిలో గల మా యొక్క గోపనపల్లి గ్రామమును మరియు మా గోపనపల్లి గ్రామపంచాయతీని ఇట్టి బిచ్కుంద మున్సిపాలిటీలో ప్రభుత్వం విలీనం చేయబోతున్నట్లుగా వార్తా మాధ్యమాల ద్వారా పత్రికా కథనాల ద్వారా మేము తెలుసుకొంటిమి. ప్రభుత్వం యొక్క ఇట్టి నిర్ణయం మా గ్రామస్తులందరికీ ఆశ్చర్యానికి విస్మయానికి గురిచేసినది. ప్రభుత్వం యొక్క ఈ విలీన నిర్ణయాన్ని మా గ్రామస్తులు ఎవరికీ సమాచారం లేకుండా అలాగే మా గ్రామ ప్రజల యొక్క సమ్మతి లేకుండా ఏకపక్షంగా నిర్ణయించడాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నాం మా యొక్క గోపనపల్లి గ్రామమును బిచ్కుంద మున్సిపాలిటీలో కలిపే నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ గ్రామస్తులందరూ సమావేశమై ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ తీర్మానం చేయడం జరిగింది. బిచ్కుంద మండలంలో ఎంతో ప్రత్యేకత గుర్తింపు అస్తిత్వం చైతన్యం కలిగిన మా గోపనపల్లి గ్రామమును గ్రామపంచాయతీని బిచ్కుంద మున్సిపాలిటీలో విలీనం చేయడాన్ని మా గ్రామం యొక్క అస్తిత్వాన్ని తొలగించడం గానే భావిస్తూ మా గ్రామస్తులందరి మనోభావాలకు అభిప్రాయాలకు విరుద్ధమైన నిర్ణయం గా మా గ్రామ ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని భంగపరిచే ప్రజా వ్యతిరేక నిర్ణయంగా భావిస్తూ ప్రభుత్వం యొక్క ఇట్టి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే ఉపసంహరించుకుని మా గోపనపల్లి గ్రామపంచాయతీని యధావిధిగా కొనసాగిస్తూ మా గ్రామం యొక్క అస్తిత్వాన్ని భౌగోళిక స్వరూపాన్ని గుర్తింపును గౌరవాన్ని కాపాడాలని కోరుకుంటూ గ్రామస్తులందరూ సమిష్టిగా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది.



## రాష్ట్ర అధ్యక్షురాలు సమక్షంలో చేరికలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గురువారం రోజు ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కూరపాటి అరుణ జ్యోతి సమక్షంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. ఆర్మూర్ మండల అధ్యక్షుడుగా ప్రవీణ్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు గా ఎండి.మహబూబ్ లను నియమించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుఆర్టిపి. జిల్లా అధ్యక్షులు ఎర్ర రాకేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలివేంద్రాల ఏర్పాటు




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోనీ మున్సిపల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో వేసవికాలం దృశ్య రేపు 6 చలివేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు తప్పనిసరిగా త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయన బిల్డర్లకు పలు సూచనలు చేశారు. పశుపక్షాదులకు కూడా నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## టిఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం కేంద్రంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ మండలంలోని బంగార్పల్లి,కేమ్రాజ్ కల్లాలీ,వజ్రఖండి,ఖండేబల్లూర్, సవర్గావ్,దోస్తపల్లి,పెద్ద ఎడిగి మరియు చండేగావ్ గ్రామాలకి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. _ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారికి మద్దతుగా మరియు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు..

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతం



**చట్టం:** జిల్లా లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ,జిల్లా ఆసుపత్రి, వైద్యురాలు రాజశ్రీ ఆదేశాల మేరకు, గురువారం ధర్పల్లి ఆసుపత్రిలో 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 15 మందికి మోతే బిందు ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని ఆసుపత్రి వైద్యురాలు మౌనిక తెలిపారు. 15 మందికి మూతి బిందు ఆపరేషన్ల కొరకు ఆర్మూర్ ఆసుపత్రికి తరలించినట్లు ఆమె సూచించారు. వైద్య శిబిరం విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరినాథ్ మురళి పద్మ సంతోష్ పూజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మృతి.....



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లోని పెద్ద తక్కడపల్లి గ్రామానికి చెందిన మాంటికే హనుమండ్లు తండ్రి పేరు గంగారం వయసు 40 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం నివాసం పెద్దతక్కడ పల్లి అనే వ్యక్తి 183 2025 నాడు ఉదయం 8 గంటలకు పెద్దతక్కడ పల్లి శివారులో గల కౌలాస్ వాగు నీటిలో చేపలు పట్టడం కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోగా తనకోసం చుట్టుపక్కల వెతికినారు ఈరోజు ఉదయం 8 గంటలకు అదే నీటి కుంటలో శవమై నీటిలో తేలుతుండగా మృతుని పెద్ద కూతురు గంగోత్రి చూసి అది తన తండ్రి అని గుర్తుపట్టినది తన తండ్రి మరణం పైన తనకు ఎలాంటి అనుమానం లేదు అని చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినాడు అని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టమైనది .

## మానవ అక్రమ రవాణపై అవగాహన కార్యక్రమం



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో మానవ అక్రమ రవాణా,సైబర్ నేరాలపై ఎస్ఐ శివకుమార్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విఒ అధ్యక్షులు,విఒఏ లు గ్రామాలలోని మహిళల సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలకు పాల్పడకుండా మహిలలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం ను నియంత్రించాలని కోరారు.

## కోత్వాల్ గల్లీలో తాగునీటి కటకట

- పట్టించుకోని అధికారులు..
- ఖాళీ బిందెలతో కలెక్టర్ కార్యాలయ ముట్టడికి సిద్ధమైన కాలనీవాసులు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** లింగంపేట మండలం కేంద్రంలోని కోత్వాల్ గల్లీలో తాగునీటికి కటకట ఏర్పడింది. కాలనీలో ప్రజల అవసరాలకు సరిపడా నీటిని సరఫరా చేయించాల్సిన పంచాయతీ, రక్షిత మంచినీటి శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో సమస్యలు తాండవిస్తున్నాయి. స్నానాలను వాయిదా వేసుకోవాల్సి వస్తుందని, చంటి పిల్లలకు ముద్ది కడిగించాలన్న నీరు లభించని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు వాపుతున్నారు. తమ కాలానికి సంబంధించిన బోరును ఇతర కాలనీకి మళ్ళించడంతో సమస్యలు ప్రారంభమయ్యాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలిసిమెలిసి ఉండవలసిన కాలనీవాసుల మధ్య నీటికోసం నిత్యం ఘర్షణలు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. ఆదివారం లోపు అధికారులు సమస్యను పరిష్కరించకుంటే, సోమవారం ప్రత్యేక వాహనాల్లో ఖాళీ బిందెలతో కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్తామని హెచ్చరిస్తున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపక్ష పార్టీలు కూడా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు కుమిలిపోతున్నారు. అధికారులు ఇకనైనా తీరు మార్చుకొని కాలనీవాసులకు సరిపడా నీటిని అందజేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కానిస్టేబుల్ రవి కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ రాజేష్ చంద్ర



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. గురువారం ఆయన జిల్లా ఆస్పత్రిలో కానిస్టేబుల్ మృతదేహానికి నివాళులర్పించారు. కుమారుడి మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారిని ఎస్పీ రాజేష్ చంద్ర పరామర్శించి ఓదార్చారు. ధైర్యం చెప్పారు. అనంతరం మాట్లాడుతూ గాంధారి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రవి కుమార్ ను కోల్పోవడం పోలీస్ శాఖ కు తీరని లోటన్నారు. రవికుమార్ కుటుంబానికి ఎల్లప్పుడూ పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు. పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని వివరించారు. గాంధారిలో బుధవారం అర్ధరాత్రి నైటీడ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ రవికుమార్ను కారు ఢీకొనగా అతడు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. మరో కానిస్టేబుల్ ప్రాణాలతో బయటపడ్డాడు

## ఇటుక బట్టిల నుంచి డబ్బులు వసూలు అవాస్తవం




**(చట్టం నిజామాబాద్) :** ఇటుక బట్టిల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బిజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బిజేపీ నాయకుల ఆరోపణలను తిప్పికొట్టారు. గురువారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ఆమోదయోగ్యంగా ఉందని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ళ 21 వ ప్యాకేజి పనుల్లో డిజైన్ మార్పు ఉండదని తేల్చి చెప్పారు.పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని అన్నారు. మంచిప్ప చెరువు కట్ట ఒక మీటర్ ఎత్తు పెంచే అవకాశం ఉందని అన్నారు. సమీప గ్రామాల ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ.6 వందల కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.త్వరలో నిధులు రానున్నాయని పనులు ప్రారంభిస్తామని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి,డిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,తదితురులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలూ.. హ్యాట్సాఫ్!




**చట్టం నేరడిగొండ :** పెళ్లిళ్లకు కట్నకానుకలు నిషేధించారు. మరి పెళ్లంటే ఖర్చుతో కూడుకున్నది. పేదోళ్లు ఎలా చేస్తారనే ఆలోచన కొందరిలో మెదిలింది. అలాంటి వారికి మేమున్నాం అంటూ అండగా నిలుస్తున్నారు. గ్రామ ఆడబిడ్డలు. పేదింటి బిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికసాయం చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. నేరడిగొండ మండలం గ్రామం మంగళ్ మోట (తర్నం బి) కి చెందిన సిడాం భీంబాయి గంగారాం దంపతుల బిడ్డ వివాహానికి గ్రామ ఆడపడుచులు రూ.22 వేల సాయం చేశారు. గ్రామస్తులు కుంరం భీంరావు పటేల్, పెందూర్ మారుతి, దేవరి సిడం శ్యామ్ రావు, మహాజన్ కుంరం గంగారాం ఆత్రం ఈశ్వర్ ఉప సర్పంచ్ పెందూర్ మహద్ రావు, తోడసం మాన్కు మెస్రం లింగు, పెందూర్ బాపురావు, కుంరం తులసిరామ్, పెందూర్ మైపాత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ పై క్యూఆర్ కోడ్‌లో ఎమ్మెల్యేల జీవిత చరిత్ర




**చట్టం ఎల్లారెడ్డి:** మినీ ట్యాంక్ బండ్ పై స్వర్గస్తులైన ఎమ్మెల్యేల విగ్రహాలను ఏర్పాటు చేసి క్యూఆర్ కోడ్ లో జీవిత చరిత్రలు తెలుసుకునేలా ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్దచెరువుకట్ట (మినీ ట్యాంక్ బండ్) ని ఎమ్మెల్యే మదన్ మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఈ వెంకటేశ్వర్లతో చరవాణిలో మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్ పనులను త్వరగా పూర్తి చేసి , సుందరీకరణగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. అదేవిధంగా ఫుడ్ కోర్టు, పార్క్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్, వెల్లుట్ల సంతోష్ కుమార్, చిన్న లక్ష్మణ్, చింతల శంకర్, విద్యాసాగర్ మరియు తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దిరాజు పెద్దమ్మతల్లి 26వ వార్షికోత్సవం నిర్వాహకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు యజ్ఞము కళ్యాణం జరిపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా ఆలయ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## ఈనెల 24న ధర్పల్లి సంతల(త్రై బజార్) వేలంపాట



**చట్టం ధర్పల్లి:** ఈనెల 24న సోమవారం ధర్పల్లి రోజువారి సంత ,వారాంతం సంతలు , త్రై బజార్ వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ,మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు అయిన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అయినా సూచించారు.

## రామాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

- మొదటి సారిగా మా రామాలయంకు తలంబ్రాల రాక
- భక్తితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేత
- ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక):** భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3 గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా రామాలయంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్ష..




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచిత మోడల్ ఎంసెట్ పరీక్షను వి ఆర్ కె అకాడమీ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, టిఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బోండ్ల అంజల్ రెడ్డి లు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,అంజల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉచిత మోడల్ ఎంసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో రావాలని, ఈ పరీక్ష రాయడం ద్వారా భవిష్యత్తులో జరగనున్న ఇంజనీరింగ్,మెడిసిన్ ఎంట్రన్స్ పైన అవగాహన ఏర్పడుతుందని,అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి , ప్రశంస పత్రాలను,అభినందన జ్ఞాపికలను అందజేస్తామని అన్నారు. ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరిస్తున్న విఆర్కే అకాడమీకి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఎంట్రన్స్ పరీక్షలో పాల్గొనే విద్యార్థులు డాక్టర్ బాలు 9492874006,దత్తాద్రి 94408 62825,నవీన్ 9133676076 లకు సంప్రదించాలని అన్నారు.

## "సీసీ రోడ్డు" పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో రాజుల చౌరస్తా నుండి గణేష్ మందిర్ వరకు సీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ .10 లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారం నాడు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువతో సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున సెట్ కార్ ,బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్. డెలికేట్ విఠల్ రెడ్డి, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్ కార్, పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, నౌషా నాయక్, సంజు పటేల్, పోతుల లింగురాం, సాయినాథ్, మైనార్టీ నాయకుడు గౌస్ సెట్, కలీం, గుండెకల్లు రాజు పటేల్, బొగడ మీద సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**చట్టం మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గానికి 42% రిజర్వేషన్ అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం, అలాగే "రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించే గొప్ప నిర్ణయాలను తీసుకుంది. ఈ చరిత్రత్మక నిర్ణయాలకు కృతజ్ఞతగా, వెల్దుర్తి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, యువజన నేతలు పాల్గొని సీఎం తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. బీసీల హక్కులకు కాంగ్రెస్ వంతైన మద్దతు - అసెంబ్లీలో 42% రిజర్వేషన్ ఆమోదించటం బీసీలకు చారిత్రాత్మక విజయం లభించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం ఎస్సీ ముదిరాజ్, మాల, మాదిగ సోదరులకు న్యాయం చేసే సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. యువత భవిష్యత్‌కు బలమైన పునాది - "రాజీవ్ యువ వికాసం" కింద నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించడం, పేదరికాన్ని తొలగించి, కొత్త ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పథకాలు అమలు చేయడం గొప్ప మార్పు అని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీలు అమలవుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పాలన జరుగుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు, బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు పాల్గొని, సీఎం రేవంత్ రెడ్డి తమ కృతజ్ఞతలు తెలిపారు.



## బడ్జెట్ కేటాయింపులో బీ.సీ లకు అన్యాయం



**(చట్టం నిజామాబాద్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో బీసీలకు అన్యాయం చేసిందని 120 కులాలకు పైగా ఉన్న బీసీలకు కేవలం రూ.11405 కోట్లు కేటాయించడం దారుణం అని అన్నారు. గత సంవత్సరానికి ఇప్పటి కేవలం రెండువేల కోట్లు పెంచడం బీసీలకు అన్యాయం చేసినట్లే అని పేర్కొన్నారు. ఒకవైపు బీసీలకు చట్ట సభలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి అసెంబ్లీ లో చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. బీసీలకు కేటాయింపులో గత సంవత్సరాని కన్నా రెండింతలు పెంచాల్సింది అని వాపోయారు. బీసీ విద్యార్థులు ఫీజ్ రియంబార్స్మెంట్ రాక తిప్పలు పడుతుంటే, బడ్జెట్ లో, దాని ఊసే లేదన్నారు. అంతిమంగా ఈ బడ్జెట్లో బీసీలకు అన్యాయం జరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు.

## మొబైల్ ఫోన్లు అప్పగింత





**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు మూడు మొబైల్ ఫోన్ లను వీణ, రాజు, ప్రశాంత్ లకు చెందిన మొబైల్ ఫోన్లు అప్పగించినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

## పోలీసులపైకి దూసుకొచ్చిన కారు.. కానిస్టేబుల్ దుర్మరణం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** అర్ధరాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసుల పైకి ఓ మృత్యు శకటం దూసుకొచ్చింది. ఓ మందుబాబు పీకల దాకా మద్యం తాగి, ర్యాష్‌డ్రైవింగ్తో కారును పోలీసులపైకి ఎక్కించి కానిస్టేబుల్ ప్రాణాలను బలిగొన్నాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. కానిస్టేబుళ్లు రవికుమార్, సుభాష్ బుధవారం అర్ధరాత్రి గాంధారిలోని హనుమాన్ టిఫిన్ సెంటర్ ఎదుట పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అతివేగంగా వస్తున్న కారు వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రవికుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. సుభాష్ గాయాలతో బయటపడ్డారు.గాంధారికి చెందిన ఓ మెడికల్ ప్రాక్టీషనర్ కుమారుడు కారు నడిపినట్లు సమాచారం. పోలీసు అధికారులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రవికుమార్కు ఏడాది వయసు ఉన్న బాబు ఉన్నాడు. విధుల నిర్వహణకు రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఇంటి పెద్ద దిక్కు ఉదయం శవమై తిరిగి రావడంతో ఆ కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

## పురుగుల మందు డబ్బాతో భార్యాభర్తల హల్చల్..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని జనల్ ఆస్పత్రిలో గురువారం భార్యభార్తలు పురుగుల మందు డబ్బాతో హల్చల్ చేశారు. ఈ ఘటన కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..తాడ్వాయి మండలం చిట్యాలకు చెందిన పులి స్వప్న 2022లో జిల్లా ఆస్పత్రిలో డెలివరీ కోసం వచ్చింది. ఆపరేషన్ చేసిన వైద్యులు కుట్లు సరిగ్గా వేయకపోవడంతో గతేడాది తీవ్రఇబ్బందులు ఎదుర్కొంది. దీంతో గత నవంబర్లో సూరారం వద్ద ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మళ్లీ ఆపరేషన్ చేయించుకుంది. కాగా.. జిల్లా ఆస్పత్రిలో తనకు ఆపరేషన్ చేసిన వైద్యులెవరనే విషయం తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. 14 నెలలుగా తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సమాచారం ఇవ్వడం లేదంటూ 20 రోజుల క్రితం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయితే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కదా కలెక్టరే వివరాలిస్తారని డాక్టర్ విజయలక్ష్మి దురుసుగా మాట్లాడారని భార్యభార్తలు తెలిపారు. తమకు సమాచారం ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామంటూ గురువారం పురుగుల మందు డబ్బాతో ఆస్పత్రిలో హల్చల్ చేశారు. దీంతో ఆస్పత్రి కానిస్టేబుల్ లక్ష్మణ్ రావు వచ్చి పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. అనంతరం వారికి సర్దిచెప్పారు. దీంతో భార్యభార్తలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.


## అల్ ది బెస్ట్

- ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి
- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తాజా మాజీ సర్పంచ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** రేపటి నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్య రాజ్ శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. మీరు కూడా కష్ట పడి చదివారు..మీ కష్టం వృధా కాదు... మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని... ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని నా మనసారా కోరుకుంటున్నాను. వాటికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి మీరు మంచి ఉత్తీర్ణత మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. గతంలో ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని, మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల అందజేత



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** మహ ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మరియు ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ నెల 21వ తేదీ నుండి బోర్డు పరీక్షల సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. సమయపాలన పాటిస్తూ పరీక్షల్లో అధికమార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయం తొలగించుకుని సక్రమంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించి తగిన జాగ్రత్తలు మెలకువలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సామూహికంగా నేల మీద కూర్చుని సహ పంక్తి భోజనాలు చేశారు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు పేరు పేరునా ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ పదో తరగతిలో 10/10 జిపిఏ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ ఆర్టూ టీచర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## బడ్జెట్ పత్రాలు దగ్ధం




**చట్టం ఆర్మూర్:** విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదనీ, బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలిని పిడిఎస్యు తెలంగాణ యూనివర్సిటీ నాయకులు ప్రిన్స్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది కాని 23,108 కోట్లు మాత్రమే కేటాయించింది. మొత్తం 3,04,965 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో ఇది కేవలం 7.57% నిధులు మాత్రమే. ఎప్పటినుండో విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి బడ్జెట్ లో 20% నిధులు కేటాయించాలని కోరుతున్నారు. నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇప్పటికే దాదాపు 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు కనీస సదుపాయాలు లేక కూనరిల్లుతున్నాయన్నారు. విద్యారంగం బాగుపడాలంటే ఈ నిధులు సరిపోవన్నారు. బడ్జెట్ను సవరించి విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తే.యూ. పిడిఎస్యూ యూనివర్సిటీ నాయకులు రవీందర్, మోహిత్, హుస్సేన్, రాహుల్, భీమ్, ఆకాష్, తరుణ్ తదితరులు పాలుగోన్నారు.

## సామాజిక శ్రేయస్సు కవిత్వానికి పరమావధి



రవి గాంచని చోట కవి గాంచును కవి ప్రకృతి వస్తువులను సన్ని వేషాన్ని చూస్తూ కవితలు రాస్తారు తమ బావాలను అంతరంగాన్ని కవితల ద్వారా వెల్లడిస్తారు కవులు సమాజ హితం గా వుంటారు దురాచారల నిర్మూలనకు సామాజిక మార్పుకు బీజాలు వేస్తారు కవులకు నిలయం మన తెలుగు రాష్ట్రాలు ప్రసిద్ధి పొందిన కవులు వున్నారు రాజుల కాలంలో కవులు తమ పాండుత్యాన్ని సభా ముఖంగా వ్యక్తం చేశారు నన్నయ్య మొల్ల తిక్కన ఎర్రన ఎర్రాప్రెగడ కాళోజీ సి నా రే లాంటి ఎంతో మంది కవులు రాణించారు ప్రపంచ కవితా దినోత్సవం మార్చి 21 న జరుపుకుంటారు మరియు దీనిని యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ) 1999లో ప్రకటించింది , " కవితా వ్యక్తీకరణ ద్వారా భాషా వైవిధ్యానికి మద్దతు ఇవ్వడం మరియు అంతరించిపోతున్న భాషలను వినిపించే అవకాశాన్ని పెంచడం "దీని ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా కవిత్వాన్ని చదవడం, రాయడం, ప్రచురించడం మరియు బోధించడాన్ని ప్రోత్సహించడం మరియు అసలు యునెస్కో ప్రకటన చెప్పినట్లుగా, "జాతీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ కవిత్వ ఉద్యమాలకు కొత్త గుర్తింపు మరియు ప్రేరణ ఇవ్వడం" దీని లక్షణం ప్రపంచ కవితా దినోత్సవం ఇలా కూడా పిలుస్తారు 26 సంవత్సరాల క్రితం దీనిని సాధారణంగా అక్టోబర్‌లో జరుపుకునేవారు, కానీ 20వ శతాబ్దంలో ప్రపంచ సమాజం దీనిని 15వ తేదీన జరుపుకుంది, ఇది ఆగస్టస్ కింద రోమన్ ఇతిహాస కవి మరియు కవి గ్రహీత వర్జిల్ పుట్టినరోజు . జాతీయ లేదా అంతర్జాతీయ కవిత్వ దినోత్సవ వేడుకలకు అక్టోబర్ తేదీని ఉంచే సంప్రదాయం ఇప్పటికీ అనేక దేశాలలో ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్ సాధారణంగా అక్టోబర్‌లో మొదటి గురువారాన్ని ఉపయోగిస్తుంది,కానీ ఇతర చోట్ల వేరే అక్టోబర్ లేదా కొన్నిసార్లు నవంబర్ తేదీని కూడా జరుపుకుంటారు. ప్రపంచ కవితా దినోత్సవం క్యాలెండర్‌లో దీనిని ఉంచింది ఎందుకంటే ఎడిన్‌బర్గ్‌లో జరిగిన 1997 కాంగ్రెస్‌లో తారిక్ గునెర్సెల్ ప్రెజెంటేషన్‌పై పెన్ ఇంటర్నేషనల్ అధికారికంగా దీనిని ప్రతిపాదించింది టర్కీ సూచించినది మరియు మెల్‌బోర్న్ పెన్ చేత బలపరచబడింది. (1996లో తారిక్ గునెర్సెల్ మరియు గుల్సెలి ఇనాల్ మరియు ఇతరులు పొయెటిక్ స్పేస్ ల్యాబ్ ప్రారంభించారు) పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో 2021 ప్రపంచ కవితా దినోత్సవం గొప్ప మాసిడోనియన్ కవి, రచయిత, సాహిత్య అనువాదకుడు మరియు భాషా పండితుడు బ్లాజ్ కోనెస్కి 100వ జన్మదిన వేడుకలకు అంకితం చేయబడింది . అదే సమయంలో, బ్రిటిష్ కవి కరోల్ ఆన్ డఫీని 2021కి స్ట్రుగా కవితా సాయంత్రం యొక్క గోల్డెన్ రెత్ అవార్డు గ్రహీతగా ప్రకటించారు.నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది కవులు కవిత్వాలు రాసి కవితా సంకలనాలు వెలువరించారు అనేక సాహితీ సంస్థలు నిత్యం కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ కవులను సముచితమూగ గౌరవిస్తూ వున్నారు కవిత గోష్టులు జరుగుతూ వున్నాయి ఉగాది సందర్భం గా అనేక ప్రాంతాలలో కవి సమ్మేళనాలు నిర్వహించి కవులను సత్కరిస్తారు సమాజ మార్పుకు కవి తన కలము ను ఎప్పటికీ ఎక్కుపెడుతూ నే ఉండాలి కవుల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండాలి వర్ధమన కవులకు గుర్తింపు ఇవ్వాలి కవులు తమ ఆలోచన లకు పదును పెట్టి కొత్త కవిత్వాలు రాయాలి

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**మార్చి 21 న ప్రపంచ కవిత్వ దినము సందర్భంగా**
**9848445134**

## కాంగ్రెస్ హయాంలో బీసీ లకు సముచిత స్థానం



**చట్టం ఆర్మూర్:** కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీ లకు సముచిత స్థానం. విద్య, ఉద్యోగంలు, స్థానిక సంస్థలో 42 % రిజర్వేషన్ లు కల్పించి నందుకు, బీసీ సంక్షేమం కోసం 11405 కోట్లు బడ్జెట్ కేటాయించి నందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్మూర్ చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్, రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చెన్న రవికుమార్, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఏలేటి రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మూల మలుపు ల వద్ద వున్న చెట్లను తొలగించిన పోలీసులు..



**చట్టం / పరకాల :** ఇటీవల కంఠాత్మకూరు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి చెందగా ఒకరు గాయాల పాలైన సంఘటన తెలిసిందే అయితే మూల మలుపు వద్ద చెట్లు ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి గురువారం అట్టి స్థలాన్ని సందర్శించిన ట్రైని ఐ పి ఎస్ మనన్ బట్ మరియు దామెర ఎస్ఐ కె. అశోక్ పరకాల నుండి హనుమకొండ కి వెళ్ళు రహదారిలో కంటాత్మ కూర్ వద్ద ప్రమాదాలు నివారించుటకుగాను,రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జేసిబి సహాయం తో చెట్లను తొలగించినట్లు తెలిపారు. ప్రత్యక్షంగా అక్కడే ఉండి పనులు చేపించడం చూసిన గ్రామ ప్రజలు మరియు వాహన చోదకులు ట్రైని ఐపీఎస్, దామెర ఎస్ఐ ని అభినందించారు.

## దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల :** దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు టి యు ఎఫ్ ఐ డి సి, మున్సిపాలిటీ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ను పరిశీలించారు. దామెర చెరువు ప్రాంతాన్ని అధికారులు & ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గారు పరిశీలించారు. అనంతరం స్వయానా బైక్ నడుపుతూ దామెర చెరువు కట్ట, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దామెర చెరువు ప్రాంతాన్ని మినీ ట్యాంక్ బండగా త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. దామర బండ్ ప్రాంగణంలో గ్రీనరీ, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్,ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను అమలు చేయబోతున్నాం అన్నారు. నియోజకవర్గంలోని యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.కన్సల్టెన్సీ ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి డిపిఆర్ ను తయారు చేశామని, దానికి అనుగుణంగా పనులను చేపడుతున్నామని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతాన్ని స్పోర్ట్స్ స్టేడియంలా మార్చుతామని అన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఫుట్ బాల్,స్విమ్మింగ్ పూల్, తదితర వాటిని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్,ఆదేశం మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అసెంబ్లీలో బీసీ కులగనన ఎస్సీ వర్గీకరణ రాజీవ్ యువ వికాసం అనే బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించినందులకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో బీసీ కులగలను చేయక బీసీలకు అన్యాయం చేసిన ప్రభుత్వాలను అధిగమించి ఈరోజు ఎంతో సాహసోపేతంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి బీసీ కులగన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి అలాగే గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారంగా ఎస్సీల్లలోని మాదిగలు చేస్తున్న పోరాటాన్ని న్యాయమైనదిగా గుర్తించి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ దక్కినది ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అన్నింటిని అమలుపరుస్తూనే ఈ రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి పోయిన హామీలను అమలుపరుస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు మహిళలకు యువతకు నిరుద్యోగులకు విద్యార్థిని విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ఒక ఏడాది పాలనలోనే రాష్ట్ర ప్రజల మనలను పొందుతూ ముందుకు సాగుతూన్నది ఈ క్రమంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఈ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పరిపాలనను చూసి ఓర్వలేక మా పార్టీలకు ముమ్మందు మనుగడ ఉంటుందో లేదో అని తమ ఉనికి కోసం వారి పార్టీల ఉనికి కోసం గ్లోబల్ ప్రచారం చేస్తూన్నారు ఇప్పటికైనా అలాంటి ప్రచారాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి అందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో అన్ని గ్రామాల సర్పంచులు అన్ని ఎంపీటీసీలు ఎంపీపీలు, జడ్పిటిసిలు కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ చిట్యాల, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి రఫీ, రమేష్ రాములు సంపత్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీమండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
21.03.2025


# నేర ధన రాజకీయాలను నిలువరించాలి

**చట్టం:** అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా సృష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా సృష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. ఎన్నికలు ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం 28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యులలో 4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మొత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా సృష్టంగా ఎత్తి చూపుతుంది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాల పరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా సృష్టంగా అవగతమవుతుంది. కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం,




మహారాష్ట్రలో 65 శాతం, తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా సృష్టంగా గమనించవచ్చు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ( 56 శాతం ) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49 శాతం), ఒడిషా (45 శాతం), జార్ఖండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితర రాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్మును దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారతదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు అనేది జగమెరిగిన నగ్నసత్యం. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.



**జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్,**
**సెల్: 94933 19690.**

## తానూర్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం. తానూర్:** అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిన సందర్భంగా గురువారం మండల కేంద్రమైన తానూర్ లోని కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించినందుకు, అలాగే రిజర్వేషన్ ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్, సోసైటి డైరెక్టర్ గోవింద్ రావు పటేల్, మాజి కో ఆప్షన్ సభ్యుడు చంద్రకాంత్ యాదవ్, దర్మేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## యువత ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేయండి : ఎస్పీ కిరణ్ కర్గే



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి, నివారించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యులు, బంధువులకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఎస్పి సూచించారు. దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే చాల దుష్పరిణామాలు, చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి సంబధిత సమాచారం తెలిస్తే 87126 58111 నెంబర్ కు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

## కన్వెన్షన్ హాల్లో భారీ అగ్నిప్రమాదం



**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో సర్వే నంబర్ 167, 171లో ఒక ఎకరంలో బాలాపూర్ కు చెందిన శ్రీధర్ శెట్టి 2024 సంవత్సరం ఆగస్టు నెలలో కన్వెన్షన్ హాల్ నిర్మాణం పనులు ప్రారంభించారు. గురువారం ఈకేఎం కన్వెన్షన్ హాల్లో పనులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెల్లరేగి పూర్తిగా దగ్ధమైంది అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కోర్టు భవనాల ఆస్తి పన్ను బకాయి మొత్తం చెల్లింపు



**చట్టం మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా గత కొంతకాలంగా కోర్టు భవనాల యొక్క ఆస్తిపన్ను బకాయి ఉండడం వల్ల ఈ విషయాన్ని జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకెళ్లగానే తక్షణమే స్పందించి 1, కోటి70 లక్షల,42 వేల,046 రూపాయలు మున్సిపల్ అధికారులకు గురువారం నాడు చెల్లించినారు. బకాయిలు చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి, మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్ ప్రహ్లాద్, ఆర్ఐ భవాని కి, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ న్యాయస్థానం ఆస్తి పన్నుబకాయి 2004 నుండి బకాయిలు ఉండడంతో జిల్లా జడ్జి లక్ష్మీ శారద దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించి బకాయి మొత్తం కోర్టు చెల్లించిందని తెలిపారు. చెల్లింపులను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలు తమ విధిగా ఆస్తిపన్ను నిర్ణయిత సమయంలో చెల్లించాలని ఆయన కోరారు. కోర్టు భవన బకాయి ఆస్తిపన్ను చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి మరియు జిల్లా జడ్జ్ లక్ష్మి శారద స్పందించి ఇంత పెద్ద మొత్తంలో మున్సిపల్ కార్యాలయానికి పన్ను చెల్లించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విపత్తు, సంసిద్ధత అనే అంశాలపై వాలంటీర్లకు శిక్షణ

**చట్టం మెదక్ ప్రతినిధి :** జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలో భాగంగా విపత్తు, సంసిద్ధత అనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గల టీఎన్జీవోస్ భవనం నందు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణాధికారి వై దామోదర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, మెప్మా పిడి ఇందిరా జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఆప్దా మిత్ర వాలంటీర్లు కు శిక్షణ కార్యక్రమం కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థ'పై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. .ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి, వాటి నుండి ప్రజల ప్రాణాలను, వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మన జిల్లాలో ఎక్కువ ఉరుములు విపత్తు గతంలో సంభవించిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక వాలంటీర్లు ప్రజలను రక్షించేందుకు మానవతా జోక్యంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిక్షణ సమయంలో, కమ్యూనిటీ వాలంటీర్లకు విపత్తు నిర్వహణ, ప్రాథమిక శోధన & రక్షణ, అగ్ని భద్రతా చర్యలు, పాము కాటు, ఉరుములు & మెరుపులు మరియు వరద రక్షణ యొక్క ప్రాథమిక అంశాలను నేర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మిషన్ 95 కు సహకరించిన ఏఎన్ఎం లకు ఘన సన్మానం



**చట్టం నవీపేట్ :** వై ఆర్ జి క్యారీ సిఎల్ డబ్ల్యూ ఆధ్వర్యంలో మిషన్ 95 కార్యక్రమం నిర్వహించగా దానికి సహకరించిన నవీపేట్ ఏఎన్ఎం దీపిక, ప్రియాంక లకు హెల్త్ వర్కర్ వడ్డే రవి ఆధ్వర్యంలో గురువారం మెమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెల్త్ వర్కర్ రవి మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అందిస్తున్న సహాయ సహకారాలతోనే గ్రామాలలో రిస్కులేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. గురువారం నవీపేట్ మండలంలోని స్టేషన్ ఏరియాలో మిషన్ 95 లో భాగంగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించి 35 మందికి టెస్టులు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాలలో గ్రామ పెద్దలు, యువకులు ముందుకు వచ్చి తమ యొక్క సహాయ సహకారాలు అందించినప్పుడే రిస్కులేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని హెచ్ఐవి అనేది ప్రాణాంతకరమైన వ్యాధి అని దానికి నివారణ ఒక్కటే మార్గమని అందుకే రిస్కు ఎక్కువ ఉన్న గ్రామాలను ఎంచుకొని ప్రతి గ్రామంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మిషన్ 95 లో భాగంగా తమకు సహకరిస్తున్న ఏఎన్ఎంలకు, ఆశ వర్కర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఎస్ సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మండల అభివృద్ధి అధికారి హుస్సేన్ తో కలిసి ఆయన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు, మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 266 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా వారికి అన్ని సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు


## క్షేత్రస్థాయిలో పనిచేయండి..

- ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్




**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** మాతా, శిశు సంరక్షణ సేవలు క్షేత్ర స్థాయిలో ప్రతి గర్భిణీకి అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెరగాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు నిర్వహించాలని, తద్వారా జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రి లో రద్దీ తగ్గించేలా చూడాలని తెలిపారు.అన్ని ఆసుపత్రుల్లో సిజేరియన్ కాన్పులు తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. ప్రస్తుత వేసవి కాలం వేడిమి వల్ల సంభవించే వడ దెబ్బ వంటి ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను మండలాల వారిగా ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందు బాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్త్ కార్యక్రమం లో అందరూ విద్యార్థుల కు స్క్రీనింగ్, ఆరోగ్య పరీక్షలు పెంచాలని, ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయ పాలన తప్పకుండా పాటించాలన్నారు. విధులకు గైర్హాజరు కాకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు డా.శిరీష, డా.రాధిక, డా.విద్య, డా.ప్రభు కిరణ్, డా. అనురాధ జిల్లా లోని ప్రభుత్వ వైద్యులు, ఆర్.బి.ఎస్.కే.వైద్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి కనిపించడం లేదని ఆయన భార్య మంజుల ఈనెల 5న బిబిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి మేస్త్రి పనిచేసేవాడని, ఈ నెల మూడున సుమారు మధ్యాహ్నం ఒంటిగంటకు ఇతరులతో ఫోన్ మాట్లాడుతున్నాడని, అతని భార్య మంజులకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇంట్లో నిందిస్తుందని సుమారు రెండు గంటల ప్రాంతంలో తన తన ఇంటి దర్వాజాలు పెట్టి ఎటు వెళ్లిపోయినాడు అని, అనంతరం తాము వెతకగా అదే గ్రామానికి చెందిన దండగలరాములకు కామారెడ్డిలో కనిపించాడని తెలిపినట్లు ఆమె తెలిపారని, అనంతరం వారి బంధువుల ఇండ్లలో, గ్రామాలలో ఆచూకీ కోసం చూడగా ఎక్కడ ఆచూకీ లభించలేదని దాంతో ఈనెల 5న బీబీపేట పోలీస్ స్టేషన్లో ఆయన భార్య మంజుల ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నానీ, ప్రతి పోలీస్ స్టేషన్కు అతని ఫోటోను పంపించినట్లు ఎస్సై తెలిపారు.

## చెరువు నీటి చౌర్యాన్ని అడ్డుకోండి



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కట్రియల్ గ్రామంలోని పెద్ద చెరువు నుంచి కొందరు మోటార్ పంపు ద్వారా నీటిని తరలిస్తున్నారని తద్వారా చెరువు కింద వేసిన పంటలకు సరిగా నీరు అందడం లేదని పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని వేల రూపాయలు ఖర్చుపెట్టి వ్యవసాయం చేసి పంటలు వేశామని ఇప్పుడు నీరు పొలాలు ఎండిపోతున్నాయని కన్నీరు మున్నీరవుతున్న రైతులు, చెరువులో నుండి పదుల సంఖ్యలో మోటర్లు పెట్టి నీటిని తరలించుకుంటున్నారని గ్రామ సెక్రెటరీ ధన లక్ష్మికి చెప్పిన పట్టించుకోవడంలేదని మండల ఇరిగేషన్ ఏఈ సూర్య దగ్గరకు వెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వచ్చి చూసి వెళ్లడం తప్ప ఏమి చేయడం లేదని, మోటర్లు తీయించడం లేదని ఏఈ సూర్య పై గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైన మండల సంబంధించిన అధికారులు స్పందించాలని లేదంటే రానున్న రోజుల్లో పొలాలు ఎండిపోయి నష్టపోతమని పొలాలతో పాటు, పశువులకు తాగడానికి నీరు కూడా దొరకదాని తద్వారా నీటి కొరత ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించలని లేని యెడల ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని గ్రామ రైతులు ఏఈ సూర్య పై అగ్రహాం వ్యక్తం చేశారు.

## బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్:** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు చందుపట్ల యశస్విన్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రమాటానికి పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమానికి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంబర్పేట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ, మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ఏస్సీ వర్గీకరణ పోరాటానికి బాసటగా నిలిచి, భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా, పార్లమెంటరీ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకి విద్య,ఉద్యోగ రంగాల్లో అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డికి మాదిగ విద్యార్థులు, మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో గ్యార నరసింహ, ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, జింకల భాస్కర్, ఎస్సీ సెల్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీధర్, మహేశ్వరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెండ్యాల బాలరాజ్, నాయకులు సుధాకర్, నరసింహ, జగన్, భాస్కర్ దార వంశి, గోల్కొండ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కేంద్రాల ఏర్పాటు దిశగా జిల్లా కలెక్టర్




**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లాలో మోడల్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కామన్ సర్వీస్ సెంటర్స్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాల జారీచేశారు జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసందనిస్తు 100 నిరుద్యోగులకు, రాజీవ్ యువ వికాసం పథకం,మరియు ఇతర ప్రభుత్వ సబ్సిడీ పదకాల కింద 6080% సబ్సిడీతో ఉపాధి అవాకాశం కల్పించడంతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ సంఘాల్లో ఆర్థికంగా చేయుటనిస్తూ ఉపాధి కల్పించే లక్ష్యంతో మహిళ శక్తి క్రింద యూనిట్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్, జిల్లా మేనేజర్ అముదాల రాజు అదికారులు పాల్గొన్నారు.

## పెండ్లి చేసుకుంటానని నమ్మించి.. రెండు సార్లు గర్భవతిని చేశాడు!

**చట్టం, ఖైరతాబాద్:** కట్టుకున్న భార్యను ఒప్పించి తనను సైతం పెండ్లి చేసుకుంటానని నమ్మించి, తన లైంగిక అవసరాలు తీర్చుకున్న ఓ వ్యక్తి తనను దారుణంగా మోసం చేశాడని నగరానికి చెందిన బాధితురాలు సునీత వాపోయింది. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన తాను డబ్బులు సంపాదించి తన కాళ్లపై తాను నిలబడాలని, ఆమెరికాకు వెళ్లి స్థిరపడాలని కలలు కని 2009లో హైదరాబాద్కు వచ్చానన్నారు. ఇక్కడే పని చేసుకుంటూ జీవిస్తున్నానన్నారు. 2023లో ఓ స్నేహితుడి ద్వారా గాంధీనగర్కు చెందిన నితిన్కుమార్ కామిని పరిచయమయ్యాడని, తనను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని వెంటపడ్డాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దిగిన పాత ఫొటోను చూపించి సీఎం తనకు ఎంతో దగ్గరని చెప్పాడన్నారు. తన బలహీనతలను ఆసరా చేసుకొని సహజీవనం చేద్దామని, తరువాత పెండ్లి చేసుకొని యూఎస్కు తీసుకెళ్తానని నమ్మబలికాడన్నారు. కాని అప్పటికే అతనికి పెండ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారన్న విషయం తెలిసింది. దీంతో ఆ విషయాన్ని నితిన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, భార్యను ఒప్పించి తనను కూడా పెండ్లి చేసుకుంటానన్నాడని తెలిపారు. రెండు సార్లు తనను గర్భవతిని చేసి అమీర్పేట్, బంజారాహిల్స్లోని ప్రైవేట్ హాస్పిటళ్లలో అబార్షన్ చేయించాడన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



**చట్టం, లింగంపేట్ :** లింగంపేట మండలంలోని ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లాలు నిర్మాణం పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు అధికారుల సూచన మేరకు చేపట్టాలన్నారు. నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. అదేవిధంగా మండలంలోని బోనాల్ బోయిన్పల్లి బాణాపూర్ కోర్పోల్ గ్రామాలలో ఎంపీఓ మలహరి వర్మి కంపోస్ట్ నర్సరీలు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీలో రికార్డులు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలని రికార్డులు సక్రమంగా ఉండాలని ఆయన సూచించారు. రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్నదృష్ట నర్సరీలో మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈయన వెంట ఎంపీ ఓ మలహరి కార్యదర్శి యాసుగ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ముగిసిన ఇంటర్ సెకండియర్ పరీక్షలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు గురువారం ముగిశాయి. ఈనెల మూడో తారీఖున ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు గురువారంతో ముగిసిపోయాయి లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం కెమిస్ట్రీ 190 విద్యార్థుల గానం 188 విద్యార్థులు హాజరయ్యారన్నారు. 2 ఇద్దరు గైరాజరయ్యారు అన్నారు. కామర్స్ 37 నంది విద్యార్థులుగా 37 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల సూపరింటెండెంట్ దుర్గయ్య తెలిపారు. చివరి రోజు పరీక్షలకు ఇద్దరు గైరాజరయ్యారన్నారు. ఎట్టకేలకు ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిశాయి.

## ఈటల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాళీ ప్రసాదరావు



**చట్టం / పరకాల :** మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా శామీర్పేట్ లోని వారి స్వగృహం నందు కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్, నడికూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, ఆత్మకూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సంగం మండల అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజకుమార్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, మాజీ మండల అధ్యక్షులు బుట్టి కుమార్ స్వామి ,MD రహమతుల్లా ,మాజీ ఎంపీటీ యాదగిరి రావు జంగిలి నాగరాజు, సురచందర్, ముష్కి దేవేందర్ శివప్రసాద్, దండు సురేష్, శివకుమార్, లాధ్య రాజేష్, కుమారస్వామి, సురేష్, పైడి ఆచారి, నిఖిల్, రవి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం. కుబీర్ :** కుబీర్ మండల కేంద్రంలో అన్నబావుసాటే విగ్రహం దగ్గర పద్మభూషణ్, మన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కొత్తూరు శంకర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత, దళితులలో ఉన్నటువంటి 59 ఉప కులాలలో ఏబిసిడి వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఏబిసిడి వర్గీకరణ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ ప్రభుత్వము నిండు అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ఆమోదించారు. ఈ ఏబిసిడి వర్గీకరణ జరగడానికి ప్రధాన పాత్ర పోషించిన మందకృష్ణ మాదిగ కి, మాదిగ ఉప కులాలు ఎప్పుడు రుణపడి ఉంటాయని చెప్పి ఈరోజు కుబీర్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నబహుసాటే నాయకులు మాదిగ సమాజం నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏబిసిడి వర్గీకరణ సాధించడంలో కొన్ని వందల మంది కుటుంబాలు తమ ప్రాణ త్యాగాలు చేసి ఈ మాదిగ సమాజానికి న్యాయం చేయడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబీకులకు ప్రభుత్వం వెంబడే ఆదుకోవాలని, అదేవిధంగా ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మౌనం పాటించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. 59 ఉపకులాలకు ఈ ఏబిసిడి వర్గీకరణ అందించినటువంటి మందకృష్ణ మాదిగ కి మాదిగ సమాజం 59 ఉపకులాలు ఎప్పుడు రుణపడి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు గోరేకర్ కాశీనాథ్, గోనేకర్ కళ్యాణ్, అన్న బహుసాటే క్రాంతి సేన నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కొత్తూర్ శంకర్, ఎంపేల్కర్ జీవన్, ఎంపేల్కర్ నాగేష్, గోరేఖర్ బాబు, ఏరేగేట్ల బాలాజీ, ఏరేగేట్ల సురేష్, మాదిగ సమాజం నాయకులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ గేమ్స్ కుటుంబాలను కబళిస్తాయి :



**చట్టం శంకరపట్నం :** ఆన్లైన్ గేమ్స్ కుటుంబాలను కబళిస్తాయని స్థానిక ఎస్సై కొత్తపల్లి రవి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ,రమ్మీ సర్కిల్, ఆన్లైన్ కార్డ్ గేమ్స్ జోలికి వెళ్లొద్దన్నారు. అలాగే మంచిగా మాట్లాడి ఆకర్షించే ఆఫర్లతో వల వేసి సర్వం దోచేస్తారు. మొదట లాభాలు చూపించి గేమ్కు బానిసల్ని చేస్తారు. మీ అత్యాశను ఆసరాగా చేసుకొని ఖాతా ఖాళీ చేస్తారని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ గేమ్స్కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. జీవితాల్ని నాశనం చేసే ఇలాంటి యాప్స్ డౌన్లోన్ చేయొద్దు అని యువత జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

## బీసీ బిల్లుకు ఆమోదం చారిత్రకం



**చట్టం కోరుట్ల :** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు సోమవారం అసెంబ్లీలో ఆమోదం పొందడం శుభ పరిణామమని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తెలిపారు. అలాగే బిసిబి ఆమోదించి ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెరపడం జరిగిందని యువ వికాసం ద్వారా యువతకు చేయూత నందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తుందని అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తూ బీసీ బిల్లును ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చాలా గొప్ప విషయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను ఇప్పటివరకు అమలు చేయడం జరిగిందని అందులో ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని అలాగే 200 యూనిట్ల విద్యుత్ కనెక్షన్ ఫ్రీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ యువ వికాస ద్వారా యువతకు 3 లక్షల రూపాయల చేయూతనందిస్తుందని ఇలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా అమలు చేస్తుందని ప్రతిపక్షాలు చేసే అసత్యపు ప్రచారాలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న గోదావరిఖని వన్ టౌన్ పోలీస్




**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణం యందు వివిధ ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూ ఉంటాయి . ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం కోసం ప్రస్తుతం జరుగుతున్న నేరాలకు సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపైన ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది.దీనిలో గోదావరిఖని పట్టణ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి , కె.రవీందర్ , ఎస్సైలు భూమేష్, రమేష్, సోనియా, మధుకర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమాలలో

1) సైబర్ నేరాలకు సంబంధించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రజలు ఎలాంటి తప్పుడు లింకులను ఓపెన్ చేయరాదని ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు వారికి వ్యక్తిగత సమాచారం ఆధార్ కార్డు నెంబర్ బ్యాంకు అకౌంట్ నెంబర్ ఓటిపి ఫోటోలు పంపడం లాంటివి చేయకూడదని వివరించడం జరిగింది . సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలు జరిగే కొన్ని బ్యాంకులకు సంబంధించి లోన్లకు సంబంధించి లక్కీ డ్రాలకు సంబంధించి ప్రైవేటు లోన్ల గురించి జాబు ఆఫర్స్ గురించి జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించడం జరిగింది.

2) రోడ్డు భద్రత గురించి ఎలాంటి యాక్సిడెంట్ లేకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్, బండి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడప రాదని వివరించడం జరిగింది.

3) 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న యువతి యువకులకు ఎలాంటి వెహికల్ ని కూడా డ్రైవ్ చేయడానికి అవకాశం ఇవ్వరాదని వారి తల్లిదండ్రులకు పెద్దలకు అందరికీ తెలియజేయడం జరిగింది.

4) మహిళల పట్ల ఆడపిల్లల పట్ల జరుగుతున్న నేరాలకు సంబంధించి వివరించడం జరిగింది. ఎవరైనా అసభ్యకరంగా మహిళలతో గాని, ఆడపిల్లలతో గాని ప్రవర్తించినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించడం జరిగింది. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో పోలీసు వారి ఫోన్ నెంబర్ గాని ఇతరుల నెంబర్ దొరకనప్పుడు డయల్ 100 కు ఫోన్ చేయాలని అదేవిధంగా సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 కు ఫోన్ చేయాలని తెలుపనైనది. గోదావరిఖని పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి నంబర్ ప్లేట్ లేని వెహికల్ లను పట్టుకొని అట్టి వాహనాల పైన చలానా విధించి , ఆపై చలానా కట్టించి నంబర్ ప్లేట్ మళ్లీ వాహనానికి సరిగా బిగించుకున్న తర్వాతనే ఆ వాహనాన్ని సంబంధిత యజమానికి అప్పజెప్పడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 483 వెహికల్ పట్టుకొని చలానా విధించి నంబర్ ప్లేట్లు బిగించడం జరిగింది . దీనికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చి చాలామంది వాహనదారులు వారి వాహనాలకు ముందుగానే ఏదైనా నంబర్ ప్లేట్ తప్పుగా ఉన్నట్లయితే సరిచేసుకుంటూ ఉండడం గమనించడం జరిగింది.

**ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి :**
మీ వాహనానికి నంబర్లు ప్లేట్లు సరిగా ఉన్నదా లేదా అనేది హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ,ఫిట్నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ పేపర్లు తప్పనిసరిగా చెక్ చేసుకున్న తర్వాతనే వాహనదారుడు వాహనం తీసుకొని బయటికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రతి వాహనదారుడు ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా, వారి కుటుంబం మొత్తం కూడా అతనిపైనే ఆధారపడి ఉందని గమనించి నెమ్మదిగా వాహనం నడపాలని గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ. ఇంద్రసేనరెడ్డి తెలిపారు.

## ఫీడర్ కాలువల ధ్వంసంపై నీటిపారుదల శాఖ ఇఇ కి ఫిర్యాదు

- **రియల్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **మోరె గణేష్ యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి ఆందోళన**



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 746ను ఆనుకుని ఉన్న 3ఎల్ కెనాల్ కాలువకు సంబంధించిన పీడర్ కాలువలను కొందరు రియల్టర్లు తమ స్వార్థం కోసం ధ్వంసం చేశారని మోరె గణేష్ యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ ఆరోపించారు. సర్వే నెంబర్లు 753, 754, 755, 756 మరియు ఇతర సర్వే నెంబర్లలోని దళితుల ప్రభుత్వ సీలింగ్ భూములకు సాగునీరు అందించే ఈ కాలువలను రియల్టర్లు ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. అంతేకాకుండా, సర్వే నెంబర్ 746ను ఆనుకుని జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువను కూడా అక్రమంగా పూర్తిగా పూడ్చివేశారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. దాదాపు 45 సంవత్సరాలుగా నిరుపేద ఎస్సీ, బీసీ, దళితులు ప్రభుత్వ సీలింగ్ భూములకు ఈ పీడర్ కాలువల ద్వారా సాగునీరు పొంది పంటలు పండించుకుంటున్నారని గణేష్ తెలిపారు. అయితే, కాలువలు ధ్వంసం కావడంతో సాగునీరు అందక భూములు బీడు భూములుగా మారాయని, దీంతో నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై వెంటనే భౌతిక తనిఖీ నిర్వహించి, సంబంధిత రియల్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ధ్వంసమైన కాలువలను పునరుద్ధరించి నిరుపేద రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.లేని పక్షంలో దశలవారీగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు స్పందించకపోతే ఏప్రిల్ మొదటి వారంలో సంబంధిత పీడర్ కాలువల వద్ద సీలింగ్ భూములలో నిరాహార దీక్షలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా కాపాడాలి




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల అంగవైకల్యం, తదితర అంశాలపై సిడిపిఓ లు, సూపర్ వైజర్లు, సఖీ, ఐసిపిఎస్ అధికారులు, సిబ్బందితో ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లలను వారి యొక్క తల్లిదండ్రులతో మాత్రమే పంపించాలని, కుటుంబ సభ్యులు కాని వారితో పిల్లలను పంపించకూడదని ఆమె సూచించారు. పిల్లల జీవితాలను మెరుగు పర్చేందుకు బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని శారీరక వైకల్యం, ఫిట్స్, ఉబ్బసం, ఆకస్మిక కదలికలు, స్పృహ తప్పడం, వినికిడి సమస్య, కారణం లేకుండా శిశువు ఏడ్వడం, మానసిక సమస్య తదితర సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామ్, మామ్ పిల్లలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలపై సమాజంలో అవగాహన కల్పించాలని ఆమె అధికారులు సూచించారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న అనాధాశ్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆమె తెలిపారు. పిల్లలు మంచి అలవాటులపై అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీలో మెరుగైన సౌకర్యాల కోసం టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పరిష్కారిస్తామని ఆమె తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లోని వివిధ సమస్యలతో బాధపడే 140 మంది పిల్లల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. గ్రామాల్లో గృహాలను సందర్శించి వారం రోజుల్లో అనారోగ్యంతో కూడిన పిల్లల వివరాలను సేకరించి శస్త్ర చికిత్సల కోసం కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. 6 సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల ఎదుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ, ఆర్జేడి మోతి, రాష్ట్ర సిడీపీఓ అరుణ, డిపీవో జయసుద, మానసిక వైద్యులు డాక్టర్ శ్రవణ్ రెడ్డి, రుషికేశ్ లు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో రోడ్డు ప్రమాదం




**చట్టం న్యూస్ జహీరాబాద్ :** జహీరాబాద్ లో ముంబై హైవే బ్రిడ్జ్ పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గురువారం అబ్దుల్ వాయిద్ ఫిర్యాదుదారుడు అతని బావ కాజా పరిరుద్దీన్ మరియు అతని స్నేహితులు అలీముద్దీన్, నాసిర్,ముదాసిర్ రజువుద్దీన్ కలిసి ముంబయి కి రంజాన్ షాపింగ్ కోసం వెళ్లి తిరిగి వస్తుండగా వారి యొక్క ఎర్టిగా కార్ నెంబర్ TS08HF8183 గల కారు ను కాజా పరిరుద్దీన్ వాహనం నడుపుచుండగా మార్గమధ్యంలో జహీరాబాద్ పాత ఆర్టిఓ చెక్ పోస్ట్ దగ్గరలో ప్రమాదవశాత్తు ఫ్లై ఓవర్ పై డివైడర్ కు కారు ఢీ కొనడం జరిగింది. ఇట్టి ప్రమాదంలో పరిరుద్దీన్ చికిత్స పొందుతూ జహీరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందగా, మిగిలిన నలుగురి క్షేత్రగ్రహతులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి తరలించారు.

## విజయ చందర్ రెడ్డి ని పరామర్శించిన బిజెపి నాయకులు



**చట్టం /పరకాల :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న వారి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ మాజీ అధ్యక్షులు మార్త బిక్షపతి బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**చట్టం కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కిషన్ రావుపల్లె గ్రామానికి చెందిన ఏనుగు రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం కోరుట్ల పట్టణానికి చెందిన మహాదేవ స్వామి ఆలయ మాజీ అధ్యక్షులు జీకూరి కిషోర్ తోపాటు కోరుట్ల పట్టణ 8,9,29 వ వార్డులకు చెందిన సుమారు 100 వంద మంది యువకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ బిల్లును అసెబ్లీలో పాస్ చేసినందుకు అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భూమేష్, ఇందిరమ్మ నాయకులు వెంకట్ రెడ్డి, చాకలి సాయిలు, మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్, భాస్కర్, సాగర్, మహేష్, గోవర్ధన్, రంజిత్, గోపాల్ రెడ్డి, మురళి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్ష పటిష్ట బందోబస్తు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి:** నేటి నుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న జిల్లాలోని విద్యార్థులందరికీ జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరూ గుంపులు గుంపులుగా గుమిగూడి ఉండకూడదు, పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్షా సమయంలో మూసివేయాలి ఎవరైనా పరీక్షా కేంద్రాల దగ్గర చట్టవిరుద్ధమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ విద్యార్థుల గురించి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని, ఎక్కడ ఎవరికైనా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగితే డయల్ 100కి కాల్ చేసి పోలీసు అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు.

## డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అధారిటి మెంబర్‌గా డాక్టర్ కవిత రెడ్డి



**చట్టం, నిజామాబాద్ :** ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత రెడ్డిని డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అధారిటి మెంబర్‌గా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఉత్తర్వుల కాపీని జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా అందుకున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- **పరీక్ష కేంద్రాల వద్ద (163) BNSS సెక్షన్ అమలు**
- **జిల్లాలో మొత్తం (68) పరీక్ష కేంద్రాల ఏర్పాటు**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం న్యూస్ మెదక్:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీ ఘన్పూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (68) సెంటర్లలో (10388) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. 03 ఫ్లైయింగ్ స్క్వాడ్. (17) సిట్టింగ్ స్క్వాడ్ లు, (68) చీఫ్ సూపరింటెండెంట్ లు, (70) డిపార్ట్మెంటల్ అధికారులు, 590 మంది ఇన్విజిలేటర్స్ నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికిజిల్లా విద్యా కార్యాలయాల్లో 9491676947, 9502494882! కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**చట్టం కోరుట్ల :** దేశములో రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయడానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా కత్తి వెంకటస్వామి అదేవిధంగా సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల కోఆర్డినేటర్ గా ఎండి అవేజ్ లు నియామకమైన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు హైదరాబాద్ లోని కత్తి వెంకటస్వామి ఇంట్లో వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోచారం, కాసుల బాలరాజ్



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పోతంగల్ మండల కేంద్రంలోని షాదిఖానలో ముస్లిం సోదారులకోసం పోతంగల్ మండల నాయకులు,మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్ ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదోవ తరగతి పరీక్షకు సర్వం సిద్ధం MEO



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జరగనున్న పదోవ తరగతి పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని ఎంఈఓ నాగనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మోస్రా, గోవూర్, చింతకుంట, గ్రామాలకు సంబంధించిన మొత్తం 98 మంది విద్యార్థులు ఉన్నారని ఎంఈఓ తెలియజేశారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ తెలియజేశారు. వేసవి కాలం ఉన్నందున పరీక్ష రాసే విద్యార్థులకు తాగునీటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.


## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పోచారం



**చట్టం న్యూస్ మోస్రా /వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వర్ని, చందూర్, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. అనంతరం వర్ని మండల పరిధలోని పాత వర్ని గ్రామంలో రూ 12.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి పోచారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రాష్ట్రంలోని మిగితా జిల్లాలతో పోలిస్తే మన నిజామాబాద్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కోతలు ప్రారంభమయ్యాయి. అందుకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మొట్ట మొదటగా మన నియోజకవర్గ పరిధిలోని వర్ని, చందూర్, రుద్రూరు, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నాము రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/ బోనస్ ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/ రూపాయలకు, కామన్ గ్రేడ్ 2300/ రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా, తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు మరియు వర్ని, చందూర్, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ ఇరకాటంలో టాలీవుడ్ స్టార్స్!

- **బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన సెలబ్రిటీలపై సైబరాబాద్ పోలీసులు కొరడా**
- **రానా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌తో పాటు మరికొందరిపై కేసులు**
- **బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై వరుస కేసులు**
- **హీరో, హీరోయిన్లలతో పాటు యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై నిఘా**
- **పంజాగుట్ట పీఎస్ ఎదుట విచారణకు హాజరైన విష్ణు ప్రియ, రీతూ చౌదరి**




**చట్టం , హైదరాబాద్:** బెట్టింగ్ యాప్‌స్‌ను ప్రమోట్ చేస్తూ అమాయక ప్రజల జేబులు చిల్లి పడటానికి కారణం అవుతున్న సెలబ్రిటీలపై సైబరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలువురు బాలీవుడ్ నటులపై కేసులు నమోదు చేశారు. టాలీవుడ్‌కు సంబంధించి నటులు విజయ్ దేవరకొండ, దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌తో పాటు మరికొందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తెలుగు సహా హిందీ నటీనటులకు వరకు అందరిపైనా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు.

**పలువురు విచారణకు..**

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో యాంకర్ విష్ణు ప్రియ ఈ రోజు పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరైంది. విష్ణుప్రియ అడ్వకేట్తో కలిసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. బెట్టింగ్ యాప్‌స్‌ను ప్రమోట్ చేసిన మరో ఆరుగురికి పంజాగుట్ట పోలీసులు నోటీసులు ఇచ్చారు. యాంకర్ శ్యామల, రీతు చౌదరి, సుప్రీత, సన్నీ, సుధీర్, అజయ్ సన్నీలకు నోటీసులిచ్చారు. గురువారం విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో కానిస్టేబుల్ కిరణ్‌గౌడ్ విచారణకు హాజరయ్యాడు. కానిస్టేబుల్ కిరణ్‌గౌడ్ ఆసిఫ్‌నగర్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌గౌడ్ యూట్యూబర్ ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి బెట్టింగ్ యాప్స్న ప్రమోట్ చేశాడు. దీంతో పోలీసులు అతని పైనా కేసు నమోదు చేశారు.

**భారీ నిఘా..**

బెట్టింగ్ యాప్‌స్‌ను ప్రమోట్ చేస్తున్న వారిపై పోలీసులు నిఘా పెట్టారు. హీరో, హీరోయిన్లలతో పాటు యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై గట్టి నిఘా పెట్టారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో హర్ష సాయి, ఇమ్రాన్లు దుబాయ్ లేదా బ్యాంకాక్ వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## టిడిపి పొత్తు వల్లే బిజెపి నష్టపోతుంది అనడంలో నిజం లేదు




**చట్టం, మిర్యాలగూడ:** తెలంగాణలో టిడిపి పొత్తు వల్లే బిజెపి నష్టపోతుందని బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అనడంలో నిజం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ ఖండించారు. గడచిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడం వల్లనే బిజెపి ఎనిమిది స్థానాలు గెలిచిందన్న సత్యాన్ని మరిచిపోయి సంకుచితత్వంతో ప్రవర్తించడం సరికాదన్నారు. గతంలో 2000 సంవత్సరానికి ముందు కాలంలో బిజెపి పరిస్థితి ఏమిటో గుర్తు చేసుకోవాలని, ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వల్లనే బిజెపి ప్రభుత్వం నిలబడిందని గుర్తు చేశారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీని విమర్శించడం, వ్యతిరేకించడం విద్రోహ చర్యగా అభివర్ణించారు. కేంద్రంలో టిడిపిబిజెపి పొత్తు ఉన్న సంగతి మరిచిపోవద్దని రాకేష్ రెడ్డికి గుర్తు చేశారు. నడమంత్రపు పదవి రావడం వల్ల గతాన్ని మర్చిపోయి ఇలాంటి మాటలు మాట్లాడొద్దని, చేతనైతే గెలిచిన స్థానాల్లో అభివృద్ధి చేసి చూపించాలని పోగుల సైదులు గౌడ్ అన్నారు.

## ప్రశ్నించే గొంతుక హరీష్ రావు

- **అణిచివేయాలని చూసిన ప్రభుత్వం**
- **హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది**
- **మెదక్ జిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్**



**చట్టం న్యూస్ శివ్వంపేట:** రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును అణిచివేయాలని చూసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని మెదక్ జిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.ప్రజల కోసం పోరాడే నాయకుడిని అణిచివేయాలని కపటబుద్ధి ఇక కట్టిపెట్టి వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.హరీష్ రావు చిట్టచివరి బుట్టనవేలు కూడా పీకలేరని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటుందని మన్సూర్ ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రికి కంటిలో నలుసుల మారి ప్రతిరోజు ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వానికి గాని సీఎం ,గాని అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హైకోర్టు తీర్పుతో తేట తెల్లమయిందని ఆయన సూచన ప్రాయంగా అభిప్రాయపడ్డారు. ఉద్యమకారుడు ప్రజా నాయకులు హరీష్ రావును ఎంత అనిచి వేయాలని చూసినా ఆయన అంత పైకి ఎదుగుతారని మన్సూర్ అన్నారు. ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరని అన్నారు. మీ పిట్టకథలకు బెదిరింపులకు హరీష్ రావు భయపడరని, ఈ విషయాన్ని ఇప్పటికైనా తెలుసుకోవాలని మన్సూర్ స్పష్టం చేశారు. హరీష్ రావు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టడం ఖాయం అని, ఇది కాస్కో రేవంత్ రెడ్డి అంటూ మన్సూర్ విమర్శించారు

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ముఖ్య నేతలు



**చట్టం న్యూస్ శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శివ్వంపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్ కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన నిరుద్యోగులకు నిరాశ మాత్రమే మిగిల్చారని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రజా పాలన హయాంలో వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం యువ నాయకులు కృషి ప్రత్యేకంగా అవసరమని టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపరచిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని మహేష్ కుమార్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలోనే మెదక్ జిల్లా పర్యటనకు వస్తానని అన్ని మండల వారీగా పార్టీ పరిస్థితిపై సమీక్షలు జరుపుతానని అన్నారు.

## ఐ. ఎస్. ఆర్. డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళ సమాఖ్య సమావేశం




**చట్టం గాంధారి :** ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధారి మండల మహిళ సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు (మోసాలు), బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, భావి భారతం ఆరోగ్య భారత దేశంగా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనో ధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదును సైబర్ మోసగాళ్ళు తస్కరించే అవకాశాలు ఉన్నాయి సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు సైబర్ నేరం వల్ల మోసపోయాను అని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా పిర్యాదు చేయవచ్చు వెంటనే పిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మనిషికి ఆరోగ్యం చాల ముఖ్యమైనది మొదటిది శారీరక, రెండవది మానసిక ఆరోగ్యం, మూడవది సామాజిక ఆరోగ్యం శరీరంలో అవయవాలు అన్ని సక్రమంగా వాటి పని అవి చేసుకుంటూ ఉంటే శారీరకంగా ఆరోగ్యంగా, కానీ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నది కొలమానం ఒత్తిడి లేకుండా, చిన్న చిన్న విషయాలకు కోపగించుకోవడం, పని భారం మరియు పని చేస్తున్న సమయంలో సమయానికి పని కాకుంటే అధికారులు కొప్పడతారని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి ఒంటరిగా ఉండడం, విద్యార్థులు చదువులో వెనకబడటం, పరీక్షల్లో తప్పడం ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు చేయడం మానసికంగా ఆరోగ్యంగలేని కారణంగా ఇలాంటివి ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలి లేదా టెలి మానస్ సేవలు ఉచిత కాల్ సదుపాయం 14416, సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలలనే జీవిస్తాము అని తెలిపారు. ఎపీఎం కె గంగరాజు మాట్లాడుతూ మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింసలను వేదింపులను ఆపడం ప్రతీ ఒక్కరి భాధ్యత అని సమాజం లో ఇలాంటివి జరిగితే ముక్త కంఠంతో వ్యతిరేకించాలని మహిళలపై వేదింపులకు గురి అయితే 181 కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప రాణి, సంస్థ ప్రతినిదులు కరుణ,మహేందర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.

## మరో 10 సంవత్సరాలు అధికారంలో కాంగ్రెస్



**చట్టం న్యూస్ శివ్వంపేట:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా శివ్వంపేట మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని స్థానికులు అభినందిస్తున్నారు, శివ్వంపేటలో అభివృద్ధి పనులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, అనేక విధాలుగా అభివృద్ధి జరిగినట్లు పలువురు అంటున్నారు, యువ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలందరిని కలిసి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి ముఖ్య నాయకులు పి సుధీర్ రెడ్డి పి మాధవరెడ్డి సమక్షంలో స్రవంతి నవీన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని భుజాన వేసుకొని ముఖ్య నాయకులు, కార్యకర్తలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ వస్తున్నారు. శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా కు నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నట్లు అన్ని గ్రామాల ప్రజలు అంటున్నారు, స్రవంతి నవీన్ గుప్తా పార్టీలకతీతంగా ఆపద లో ఉన్నవారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తోపాటు, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, తదితర ముఖ్య నేతల సూచనల మేరకు శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. యువ నాయకులైన స్రవంతి నవీన్ గుప్తా అనతి కాలంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర మంత్రులను, ఎమ్మెల్యేలను, కలిసిన సందర్భాలు చాలా ఉన్నాయి. నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డి ద్వారా స్రవంతిని గుప్తా కాంగ్రెస్ పార్టీలో తన సేవలను గుర్తించి స్రవంతి నవీన్ గుప్తా కు పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. శివ్వంపేట మండలంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు పార్టీ అధ్యక్షులు సైతం స్రవంతి నవీన్ గుప్తాను కీలకంగా ముందుకు నడిపిస్తున్నట్లు తెలుస్తోంది.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు

- మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమివ్వడం గర్వకారణం
- తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసే సువర్ణావకాశం
- రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదు
- మిస్ వరల్డ్ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి జూపల్లి
- మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి వస్తున్న అందాల భామలు





**చట్టం, హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు,. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమివ్వనుంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. అలాగే ఈ పోటీల నిర్వహణకు రేవంత్ ప్రభుత్వం రూ.250 కోట్ల రూపాయిలను కేటాయించింది.

**రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుంది..**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవని అన్నారు. "ఇది చరిత్రాత్మక కార్యక్రమం. కొత్త రాష్ట్రంలో కొత్త కార్యక్రమం జరుగుతోంది. మహిళల ఆత్మ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశం. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది. రాష్ట్రంలో అన్ని రంగాల వారికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. దక్షిణ కొరియాలో స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి ఆ దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణకు పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశం. రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుంది. అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలి. ప్రభుత్వంపై విమర్శలకు, రాజకీయ కోణంలోనే మిస్ వరల్డ్ పోటీలను చూడటం సరికాదు. 140 దేశాల నుంచి పోటీదారులు వస్తారు. వారితో పాటు దేశవిదేశాలకు చెందిన వేల మంది చేరుకుంటారు. తెలంగాణ గురించి ప్రపంచానికి చెప్పేందుకు ఇది మంచి అవకాశం. ఈ వేదికతో రాష్ట్ర పర్యాటక రంగానికి రాబడి పెరుగుతుంది" అని జూపల్లి కృష్ణారావు అన్నారు. 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా మాట్లాడుతూ నమస్తే ఇండియా అంటూ తెలుగులో సంబోధించారు.. అనంతరం ఆమె ఇంగ్లీష్‌లో మాట్లాడుతూ, తెలంగాణలో చాలా దేవాలయాలను సందర్శించానని చెప్పారు.. ఆధ్యాత్మిక చింతన తనను ఎంతగానో ఆకట్టుకుందన్ని చెప్పారు. అని రాష్ట్రాలు, దేశాలు కలసి జీవిస్తున్న మినీ ప్రపంచం లాంటి హైదరాబాద్ ఈ ఏడు మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమివ్వడం మరింత సంతోషంగా ఉందన్నారు..

# మరింత ఉత్సాహంగా పని చేయాలి

- కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీలకు సూచించిన అమిత్ షా
- కేంద్రహోం మంత్రిని కలిసిన ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి



**చట్టం ఢిల్లీ:** ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ టీచర్స్, గ్రాడ్యుయేట్ స్థానాల నుంచి గెలిచిన బీజేపీ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నేతృత్వంలో కొత్తగా గెలిచిన ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి గురువారం ఢిల్లీకి వెళ్లి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి బొకెను అందజేశారు. ఎమ్మెల్సీలుగా గెలిచిన వారిని అభినందించిన అమిత్ షా.. రాష్ట్రంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేలా ఉత్సాహంగా పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. అమిత్ షాను కలిసిన వారిలో బీజేపీ ఎంపీలు ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు, డీకే అరుణ, గోడం నగేశ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, సీనియర్ నేతలు ఉన్నారు.

# పార్లమెంట్‌లోకి నినాదాల టీ షర్టుతో ఎంపీ

- 'డీలిమిటేషన్ కోసం తమిళనాడు పోరాడుతుంది' టీ-షర్ట్ ధరించిన ఎంపీ
- సభ నియమాలు, విధానాలను పాటించడం లేదన్న స్పీకర్




**చట్టం, న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అధికార, ప్రతిపక్షాల వాద ప్రతివాదనల మధ్య కొనసాగుతున్నాయి. గురువారం లోక్‌సభలో ఆసక్తికర ఉదంతం చోటుచేసుకుంది. డీఎంకే ఎంపీ టీ శివ నినాదాలు రాసిన టీషర్టు ధరించి, పార్లమెంటకు వచ్చారు. దీనిని చూసిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. నినాదాలతో కూడిన టీ షర్టులు ధరించి రావద్దని స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులను కోరారు. ఈ నేపథ్యంలో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభా కార్యకలాపాలు ప్రారంభానికి ముందు డీఎంకే ఎంపీ టి శివ 'న్యాయమైన డీలిమిటేషన్ కోసం తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి పార్లమెంటుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు న్యాయమైన డీలిమిటేషన్ కోసం పట్టుబడుతోందని, ఇది దాదాపు ఏడు రాష్ట్రాలను ప్రభావితం చేస్తుందని, కానీ ప్రభుత్వం నుండి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు. అందుకే న్యాయమైన డీలిమిటేషన్ డిమాండ్ చేస్తూ మేము మా నిరసనను కొనసాగిస్తున్నామని అన్నారు.

# బాల్‌కు ఉమ్మి రాయడంపై నిషేధం ఎత్తివేత

- ఐపీఎల్‌లో రూల్స్ సవరించిన బీసీసీఐ




**చట్టం , స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజార్టీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడంతో ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించిన కలెక్టర్





**చట్టం/హనుమకొండ:** భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం కలిసి పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి పూడికతీత పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ శంకర్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పూడికతీత గురించిన వివరాలను కలెక్టర్ ఆరా తీశారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. మట్టి తరలించేందుకు చెరువు మార్గంలో వీలైనన్ని అంతర్గత దారులు మరిన్ని ఉండేలా చర్యలు చేపట్టి త్వరగా ఎక్కువ సంఖ్యలో వాహనాల ద్వారా మట్టి తరలింపును చేయించాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు వెహికల్ పాసులు జారీ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రవేశం, వెలుపలికి వెళ్లే మరో దారిని ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని అన్నారు. రాత్రి వేళలో మట్టిని తరలించేందుకు అదనపు సిబ్బందిని పర్యవేక్షించేందుకు కేటాయించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారిని ఒక్కరోజులోనే పూర్తయ్య విధంగా అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణ కోసం రెండు రోజుల్లో పెద్ద కంటైనర్ ఏర్పాటు తాగునీరు, కుర్చీలు సమకూర్చాలని పేర్కొన్నారు. విడతల వారీగా విధులు నిర్వర్తించేందుకు అక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్లను ఏర్పాటుచేసి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. రాత్రివేళ విధులు నిర్వర్తించేందుకు అదనపు సిబ్బంది నియమించాలన్నారు. రెండు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వీలైనన్ని విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపునకు ఒకే వైపు కాకుండా మరో మార్గం ద్వారాతరలించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డును సిద్ధం చేయాలన్నారు. సోమవారం నుండి రాత్రి వేళల్లోనూ మట్టిని తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. టెండర్ దారులు ఎంత త్వరగా మట్టిని తరలిస్తే అంత మంచిదని అన్నారు. అధికారులు, టెండర్ దారులు సమన్వయంతో త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న టెండర్ దారులతో మట్టి తరలింపునకు సంబంధించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంవీఐ వేణుగోపాల్, భద్రకాళి చెరువు పూడికతీత మట్టి టెండర్ దారులు పాల్గొన్నారు.

# దంపతుల దారుణ హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** 24.12.2012 సంవత్సరం లో ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగసముందర్ గ్రామంలో దంపతులు దారుణ హత్య నమోదైన హత్యా నేరం లోని నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 2000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 2000 రూపాయల జరిమానా కట్టకపోతే 1 సం"రం కఠిన కారాగార శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. తేది 06.10.2012 రోజున ఫిర్యాదుదారుని(చౌట బాలప్ప) అన్నా చౌట వెంకటేశం తమ (నాగసముందర్) గ్రామానికే చెందిన తమ పాలివారు అయిన చౌట మల్లేశం తమ అమ్మతో అక్రమ సంబంధం ఉంది అని చౌట మల్లేశం ను చంపి జైలుకు పోయినాడు. అప్పటి నుండి మృతుడి (చౌట మల్లేశం) బందువులు ఫిర్యాదుదారుని కుటుంబం పైన కక్ష్య కట్టి ఉన్నారు. తేది 24.12.2012 రోజున ఫిర్యాదుదారుడు (చౌట బాలప్ప) సాయంత్రం తన ఇంటికి వెళ్ళి తమ ఇంటి గోళ్ళెం తీసి ఇంట్లో చూడగా తమ అమ్మానాన్న(మృతుడు చిన్న నర్సింహులు, మృతురాలు అంజమ్మ) లు రక్తపు మడుగులో ఉన్నారు మరియు తన అక్క బాలామణి సృహ కోల్పోయి ఉంది. తన అక్కను లేపి ఏమయింది అని అడగాగ పాతకక్షలు మనసులో పెట్టుకొని తమ అమ్మ,నాన్న (భార్యాభర్తలు మృతుడు చిన్న నర్సింహులు, మృతురాలు అంజమ్మ) లు ఇంట్లో ఉండగా పథకం ప్రకారం బందెప్ప, మరో ఆరుగురితో కలిసి గొడ్డళ్లు, వేట కొడవళ్ల ఇతర ఆయుధాలతో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వారిపైన దాడి చంపినారు. తను (ఫిర్యాదుదారుని అక్క బాలామణి) అడ్డు వెళ్ళగా ఆమెను కూడా ఆయుధాలతో కొట్టిగా ఆమె సృహ తప్పి పడిపోయింది అని తెలిపింది అని ఫిర్యాదుదారుని నుండి ఫిర్యాదు అందగా అప్పటి ధరూరు ఎస్‌హెచ్ఓ మొదటి ఐఓ M.రమేశ్ నిందితులపైనా సెక్షన్ లు 147, 148, 302, 307 r/w 149 IPC క్రింద హత్య, హత్యాయత్నం, మరుణ ఆయుధాలతో అల్లర్లు, హింసా క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం రెండవ ఐఓగా అప్పటి ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ లచ్చి రామ్ ఉన్నారు. అనంతరం మూడవ ఐఓ విజయ్ లాల ఇట్టి కేసులో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా, అట్టి కేసు వివరాలను పరిశీలించి వాదోపవాదనలు విన్న గౌరవ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు (A2)చౌట లక్ష్మి, (A3)కుర్వ గోపాల్, (A5) కుర్వ అంజయ్య, (A6)చౌట పెంటమ్మ A7) కుర్వ లక్ష్మి లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 2000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 2000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. పిర్యాదుదారుని అక్కబాలామణి పైన హత్యాయత్నం కు 307 IPC సెక్షన్ క్రింద నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో 302 IPC సెక్షన్ పైన నిందితులకు జీవిత ఖైధు, కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించారు.1000 రూపాయల జరిమానా కట్టకపోతే ఒక్కొకరికి 1 సంవత్సరం జైలు శిక్ష విధించారు. ఇట్టి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా పీపీలు జి.నారాయణ గౌడ్, వి.రవి కుమార్ పి.సుధాకర్ రెడ్డి, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఐఓలు లచ్చి రామ్, విజయ్ లాల లు, అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఎం.రమేశ్ లు, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా, శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న, మహిపాల్ రెడ్డి లు పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినందించడం జరిగింది.

# నీటి వృధా కథనంపై స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంక్ నుండి నీరు వృధా అయిందని గురువారం కొన్ని పత్రికల్లో వచ్చిన కథనంపై గొల్లగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ స్పందించారు. ఈ ప్రచురిత ప్రకటన సరైనది కాదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవాలు తెలుసుకోకుండా ఇలా రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులు రావు అని మిషన్ భగీరథ సంబంధిత అధికారులు ఇచ్చిన ప్రకటనను బట్టి గ్రామంలో నీటి సమస్య కల్లెత్తకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ చెందిన బోరు ద్వారా నీటి ట్యాంకులో నింపడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీకి చెందిన నీటి ట్యాంకు నిండాలంటే సాయంకాల సమయంలో మోటార్ ఆన్ చేస్తే ఉదయం 8, 9 గంటల వరకు వాటర్ ట్యాంక్ నిండే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో గొల్లగూడ గ్రామ పంచాయతీకి చెందిన బోరు మోటర్ ఆన్ చేయగా అదే క్రమంలో రాత్రి సుమారుగా 10 గంటలకు మిషన్ భగీరథ నీరు రావడంతో గ్రామపంచాయతీ నీటి ట్యాంక్ తొందరగా నండి ఐదు నుండి పది నిమిషాలు మధ్య నీరు పొంగిపొర్లడం జరిగిందని తెలిపారు. నీరు పొంగిపొర్లుతున్న సమయంలో వాటర్ మాన్ నీటి ట్యాంక్ నుండి బోరు మోటర్ ఆఫ్ చేయడానికి వెళ్లే సమయంలో ఈ ఘటన జరిగి ఉండొచ్చని, నీరు ఒక ఐదు నుండి పది నిమిషాల మధ్య వృధా కావడం జరిగింది అన్నారు. ఇది అనుదినము కాదు కానీ ఇలాంటి మిషన్ భగీరథ నీరు రాని సంఘటనలు జరిగినప్పుడే ఈ విధంగా జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంక్ నిండిన సమయములనే వాటర్ మ్యాన్ గ్రామపంచాయతీ బోరు మోటార్ను ఆఫ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై మిషన్ భగీరథ సిబ్బందిని వివరణ కోరగా రాత్రి 10 గంటలకు మిషన్ భగీరథ నీరు ఆ ట్యాంక్ లోకి వెళ్లడం ద్వారా ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందన్నారు. వాస్తవానికి మిషన్ భగీరథ నీరు వచ్చింది కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియదని మిషన్ భగీరథ సిబ్బంది తెలపడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలా సమస్య లేకుండా మంచినీరు అందించాలనే ఉద్దేశంతో నీటిని ట్యాంక్ లో నింపితే ఆంటీ సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.

# చహల్, ధనశ్రీ బంధానికి ఎండ్ కార్డు

- విడాకులు మంజూరు చేసిన ముంబై ఫ్యామిలీ కోర్టు
- గత కొంత కాలంగా వారు విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలకు తెర
- ధనశ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకారం



**చట్టం , స్పోర్ట్స్:** టీమిండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ వివాహ బంధానికి తెరపడింది. వీరికి ముంబైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఈ మేరకు గురువారం తుది తీర్పు వెలువరించింది.వీరిద్దరూ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరపు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది.

**చాహల్ అంగీకరం..**

అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో చాహల్ - ధనశ్రీ జంటకు విడాకులు మంజూరు చేస్తూ ఫ్యామిలీ కోర్టు గురువారం తుది తీర్పు వెలువరించింది. ధనశ్రీకి భరణం కింద రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు చాహల్ ఇప్పటికే అంగీకరించారు. ఈ మొత్తంలో ఇందులో రూ. 2.37 కోట్లు చెల్లించాడు కూడా. కాగా, దంత వైద్యురాలైన ధనశ్రీ వర్మను 2020 డిసెంబర్ 22న చాహల్ పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో పాటు ఫొటోలను కూడా సోషల్ మీడియా నుంచి తొలగించింది. దీంతో ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూ లైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ఇద్దరూ తమ సోషల్‌మీడియా అకౌంట్లలో తమదైన శైలిలో పోస్టులు పెట్టడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లైంది.

# టీమిండియాపై బీసీసీఐ కాసుల వర్షం

- ఛాంపియన్ ట్రోఫీలో విజేతగా నిలిచినందుకు క్యాష్ రివార్డు
- జట్టు మొత్తానికి రూ. 58 కోట్ల నజరానా
- ఆటగాళ్లు, కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్‌తో పాటు సెలెక్షన్ కమిటీకి బహుమతి

**చట్టం , స్పోర్ట్స్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో విజేతగా నిలిచిన భారత జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ క్యాష్‌ప్రైజ్‌ను ప్రకటించింది. రూ. 58 కోట్ల రూపాయాలను నగదు బహుమతిగా అందజేస్తామని తెలిపింది. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ క్యాష్ ప్రైజ్‌ను జట్టులోని ఆటగాళ్లు, కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్‌తో పాటు సెలెక్షన్ కమిటీకి ఇస్తామని పేర్కొంది. వారి ప్రదర్శనకు సత్కారంగానే ఈ నజరానాను ప్రకటించినట్లు స్పష్టం చేసింది. టీమిండియా గెలవగానే క్యాష్‌ప్రైజ్ ప్రకటిస్తారని అంతా భావించినా.. బోర్డు 11 రోజుల సమయం తీసుకుంది.

**ఎవరెవరికి ఎంతంటే..**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా అద్భుత ప్రదర్శన కనబర్చి విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఓటమెరుగని జట్టుగా టీమిండియా టైటిల్ అందుకుంది. లీగ్ దశలో బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్‌ను మట్టికరిపించిన టీమిండియా.. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో గెలిచి విశ్వ విజేతగా నిలిచింది. కాగా ఇందులో ఎవరెవరికి ఎంత మొత్తం ఇస్తారన్న విషయం గురించి కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా వెల్లడించారు. వార్తా సంస్థ ఏఎన్ఐతో మాట్లాడుతూ.. "జట్టులోని ప్రతి ఆటగాడికి రూ. 3 కోట్లు.. హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌కు మూడు కోట్లు.. మిగిలిన కోచ్‌లలో అసిస్టెంట్లు ర్యాన్ టెన్ డష్కాటే, అభిషేక్ నాయర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, ఫీల్డింగ్ కోచ్‌కు టి. దిలీప్‌నకు రూ. 50 లక్షలు.. మిగిలిన సహాయక సిబ్బందికి రూ. యాభై లక్షలు.. బీసీసీఐ అధికారులకు రూ. 25 లక్షలు ఇస్తాం" అని దేవజిత్ సైకియా తెలిపారు.




PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM